సాక్షి 24|7

జగిత్యాల

శుక్రవారం 5-1-2018

మెట్‌పల్లి సబ్ కలెక్టర్‌గా గౌతమ్ బాధ్యతలు



16లో▸



కీచకులు

అటు వైపు వెళ్తే.. అంతే సంగతులు

- ప్రేమజంటలపై రౌడీ గ్యాంగ్‌ల లైంగికదాడి
- ఒంటరి మహిళలనూ వదలని వైనం
- బయటికి చెప్పుకోలేకపోతున్న బాధితులు
- హుస్నాబాద్ ఘటనతో వెలుగులోకి నిజాలు
- రంగంలో పోలీస్ మొబైల్ టీం

- సాక్షి, జగిత్యాల

వాళ్లు మృగాళ్లు.. మనుషుల రూపంలో ఉన్న కామపిశాచులు.. అమ్మాయి, మహిళ ఒంటరిగా కనబడితే చాలూ వదలిపెట్టరు.. అటు వైపు వచ్చే ప్రేమ జంటలు.. ప్రకృతి అందాలను తిలకించేందుకు వచ్చిన వారిపై మూకుమ్మడిగా దాడి చేయడం.. యువతులపై లైంగికదాడులకు పాల్పడడం వారికి నిత్యకృత్యం. ఎప్పుడూ ఆ పరిసర ప్రాంతాల్లోనే సంచరిస్తున్న వీరు ఇప్పటికే పదుల సంఖ్యలో అఘాయిత్యాలకు పాల్పడ్డారు. విషయం బయటికి తెలిస్తే పరువుపోతుందనే భయంతో బాధితులు బయట చెప్పుకోలేకపోతున్నారు. దీన్ని అదునుగా చేసుకుని ఈ రౌడీగ్యాంగ్ అడ్డూఅదుపులేకుండా అకృత్యాలకు పాల్పడుతోంది. ఇటీవల జిల్లా కేంద్రం సమీపంలో వరుసగా జరుగుతున్న ఘటనలు వేలెత్తిచూపుతున్నాయి.

- వివరాలు 2లో▸

అసలేం జరుగుతోంది..!



మాట్లాడుతున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం

- కీలకంగా మారిన ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేతల భేటీ
- ఇన్‌చార్జీలుగా నర్సింహారెడ్డి, బొమ్మ మహేష్, గంగాధర్
- మాజీ మంత్రులు జీవన్‌రెడ్డి, శ్రీధర్, పొన్నం, ఆరెపల్లి, కేకే, కటకం తదితరులు హాజరు
- మండల కమిటీల్లో జాప్యంపై చర్చించిన ఇన్‌చార్జీలు
- గ్రూపు తగాదాలు వీడాలని జిల్లా నేతలకు సూచన
- ఉమ్మడి జిల్లాలో ఉద్యమాలకు పార్టీ నేతల నిర్ణయం
- 'నేదునూర్' షుగర్ ఫ్యాక్టరీ, లెదర్‌పార్క్‌లపై ఉద్యమం..

-సాక్షిప్రతినిధి, కరీంనగర్

- వివరాలు 2లో▸

మినీ FOCUS అంగన్‌వా'డీలా' 7లో▸



గ్రాండ్ ఫేర్‌వెల్

-16లో▸

సబ్‌కలెక్టర్ ముషారఫ్ అలీని బగ్గీపై ఊరేగిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది

ధీమా ఇవ్వని బీమా



నష్టపోయిన వరి పంట(ఫైల్)

- రూ.లక్ష పంట రుణానికి రూ.2వేల ప్రీమియం వసూలు
- నష్టం జరిగినా అందని పరిహారం
- జిల్లాలో 333 మంది రైతులకు తప్పని ఎదురుచూపులు
- పట్టించుకోని బ్యాంకర్లు, అధికారులు

- 2లో▸

కీచకులు


హస్నాబాద్ అటవీ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ అనంతశర్మ

సాక్షి, జగిత్యాల: జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అంబరిపేట, లింగంపేట, హస్నాబాద్ అటవీ ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా అఘాయిత్యాలు జరుగుతున్నాయి. తాజాగా హస్నాబాద్‌కు చెందిన ప్రేమజంటను బ్లాక్‌మెయిల్ చేసిన ఆ గ్యాంగ్ ఒకరి తరువాత మరొకరు నలుగురు యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డారు. యువతి ఆరోగ్యం క్షీణించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఇదే క్రమంలో ఆ గ్యాంగ్ సభ్యులను గుర్తించిన బాధితురాలి బంధువులు వారిలో ఒకరిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. దీంతో అతను తాము చేసిన నేరాలను ఒప్పుకున్నాడు. కేవలం వీరే కాదూ.. ఇలాంటి కామాంధులు జిల్లా కేంద్రం పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడ ఉన్నట్లు తెలుస్తోంది.

లవర్స్ స్పాట్...!

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అంబరిపేట లవర్స్‌స్పాట్‌గా పేరొందింది. గుట్ట ప్రాంతం కావడం, జన సంచారం లేక నిర్మానుష్యంగా దర్శనమిచ్చే ఆ ప్రాంతంలో ప్రేమజంటలు వాలుతుంటారు. అక్కడ ప్రేమాయణం ముగించుకుని తిరుగుముఖం పడుతున్నారు. జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉండడంతో ప్రతి రోజు ఎంతో మంది ప్రేమికులు లవర్స్‌స్పాట్‌కు పరుగులు పెడుతున్నారు. వీరిలో కాలేజీ విద్యార్థినీ విద్యార్థులే ఎక్కువగా ఉంటారు. అటువైపు పోలీసులూ దృష్టిసారించకపోవడంతో ఆ ప్రాంతం వ్యభిచారానికీ కేరాఫ్‌గా మారింది. అంతేకాదూ.. ధర్మపురికి వెళ్లే దారిలో ఉన్న ముప్పాలచెర్వు... గొల్లపల్లికి వెళ్లే దారిలో ఉన్న నల్లగుట్టతోపాటు జాబితాపూర్ అడవి ప్రాంతంలో ఇలాంటి దారుణాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అక్కడ జరుగుతున్న వ్యవహారాలు బయటికి పొక్కకపోవడంతో అది తెలియక యువతులు ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు.

రంగంలో పోలీసులు..!

హస్నాబాద్ సంఘటన వెలుగులోకి రావడంతో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా ఎస్పీ అనంతశర్మ, జగిత్యాల టౌన్ సీఐ ప్రకాశ్ ఈ నెల 3న హస్నాబాద్, లింగంపేట, అంబరిపేట ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ పరిస్థితులపై ఆరాతీశారు. మొబైల్ టీంలు ఏర్పాటు చేసి.. అంబరిపేట, హస్నాబాద్, లింగంపేట మార్గం మధ్యలో నడిపించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే.. రెండ్రోజుల్లో ఔట్‌కట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ పేరిట పోలీస్ పికెటింగ్ ఏర్పాటుచేస్తామని ఎస్పీ అనంతశర్మ తెలిపారు.

పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

గొల్లపల్లి(వెల్గటూర్): కోటిలింగాల ప్రాంతం రానున్న రోజుల్లో అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా మారనుందని ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ నెల 6నుంచి కోటిలింగాలలోని గోదావరి జలాల్లో బోటింగ్ ప్రారంభించనున్న దృష్ట్యా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని పేర్కొన్నారు. ఎంతో చరిత్ర కల్గిన కోటిలింగాల ప్రాంతం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస్, ఆలయ చైర్మన్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసేవరకు ఉద్యమిస్తాం

కథలాపూర్(వేములవాడ): సీపీఎస్ రద్దు అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనిదేనని..రద్దు చేసేవరకు ఉద్యమిస్తామని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సురేశ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం ఆవరణలో ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులతో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులకు పాత పింఛన్ విధానం అమలయ్యే వరకు ఉద్యమిస్తామన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్‌గౌడ్, మండలాధ్యక్షుడు మామిడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కట్కం సురేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు అల్లె పరమేశ్వర్, నాయకులు విష్ణు, గుండేటి రవికుమార్, సాయిరెడ్డి. మహేందర్, పరాందాం, రాజు, విజయ్ పాల్గొన్నారు.

కల్తీపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాలటౌన్: ఆహార పదార్థాల్లో కల్తీలను అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజా ఆరోగ్య పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సంపత్ కోరారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు రసాయన పదార్థాలు, కాలుష్యం, మద్యపానం, గుట్కా, డ్రగ్స్, కల్తీ ఆహారంతో రోగాల బారిన పడుతున్నారన్నారు. వైద్యం కోసం 63 శాతం మంది అప్పులు చేస్తున్నారని, 12 శాతం మంది ఆస్తులు అమ్ముకుంటున్నారని, 24 శాతం మంది వైద్య ఖర్చులు భరించలేక దివాళ తీస్తున్నారని సర్వేలు చెబుతున్నాయని గుర్తుచేశారు. ఆహారపు కల్తీలు, ఆస్పత్రిల్లో దోపిడీలు అరికట్టేందుకు ప్రజా ఆరోగ్యం కోసం తమ సంఘం పోరాడుతోందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా ఆరోగ్య పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వెల్గటూర్ మండలం ఎండపల్లి గ్రామానికి చెందిన సబ్బ మధును నియమించినట్లు సంపత్ తెలిపారు.

కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుచేయాలి

మల్లాపూర్(కోరుట్ల): తెలంగాణ ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రవీంద్రచారి అన్నారు. గురువారం మల్లాపూర్ మండల కేంద్రంలో ఎంఆర్సీ ఎదుట ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర ఒక మైలురాయి అని కొనియాడారు. పాత పెన్షన్ విధానాన్నే తిరిగి కొనసాగించాలని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్టీయూ మండల అధ్యక్షుడు కుంట భూమేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎగ్గారపు వెంకటేష్, ఉపాధ్యాయులు గంగాధర్, సాయికృష్ణ, శ్రీనివాసరెడ్డి, నిరంజన్, నర్సింగరావు, ప్రేమ్, శివప్రసాద్ పాల్గొన్నారు.

ధీమా ఇవ్వని బీమా

జగిత్యాలఅగ్రికల్చర్: పంటల బీమా.. పంటకు నష్టం జరిగినా పరిహారం అందించేందుకు ఒక మార్గం. ముందు జాగ్రత్తగా ప్రీమియం చెల్లిస్తే ఆసరా నిలుస్తుందని అన్నదాతకు భరోసా.. అయితే ఆ నమ్మకాన్ని బ్యాంకులు, అధికారులు, బీమా సంస్థలు కల్పించడంలేదు. ఇన్సురెన్స్ ప్రీమియం చెల్లించాలని ఒత్తిడి తెచ్చే బ్యాంకులు, వ్యవసాయాధికారులు ఆ తర్వాత వారిని పట్టించుకోవడంలేదు. వెరసి అన్నదాత పరిహారం కోసం ఎదురుచూడకతప్పడంలేదు. జిల్లాలో ఏటా రూ.30కోట్ల వరకు ప్రీమియం రూపంలో చెల్లిస్తుండగా.. నష్టపరిహారం కోసం నానాఅవస్థలు పడుతున్నారు. 333 మంది రైతులకు రూ. 34,75,893 రావాల్సి ఉంది.

బ్యాంకుల్లో పంట రుణం తీసుకుంటే..

పంట రుణం తీసుకున్న వారి బ్యాంకు ఖాతాల్లోంచి నాబార్డు నిబంధనల ప్రకారం బ్యాంకులు రైతుల నుంచి వసూలు చేసిన ప్రీమియాన్ని బీమా సంస్థలకు చెల్లిస్తున్నాయి. పంటలకు ఇన్సురెన్స్ చేయాలని లక్ష్యం కోసం ఇటు వ్యవసాయాధికారులు రైతుల బీమా ప్రీమియం కట్టిస్తున్నారు. తర్వాత వారూ మర్చిపోతున్నారు. ప్రీమియం వసూలు చేసుకున్న ఇన్సూరెన్సు సంస్థలు మాత్రం కనిపించకుండా పోతున్నాయి. లక్ష రూపాయల రుణం తీసుకున్న రైతులు రూ.2 వేల వరకు చెల్లించాలి. ఇలా ఒక్క జగిత్యాల జిల్లాలోనే దాదాపు రూ.25–30 కోట్ల వరకు రైతులు ఏటా బీమా ప్రీమియం చెల్లిస్తున్నారు.

పరిహారం వచ్చినా అందని వైనం

సాధారణంగా ప్రీమియం చెల్లించిన రైతులకు పరిహారం అందడమే గగనంగా ఉంటుంది. అలాంటిది పరిహారం వచ్చినా అవి ఎక్కడ ఉందో అర్థం కాని పరిస్థితి. 2014–15లో వడగళ్ల వానతో మల్యాల మండలంలోని మానాల, మ్యాడంపల్లి, తక్కళ్లపల్లి, పెగడపల్లి మండలం ఆరెవెల్లి, కీచులాటపల్లి, ల్యాగలమర్రి, ఎల్లాపూర్‌లో వరి పంటకు నష్టం జరిగినట్లు, వారికి పరిహారం అందజేస్తున్నట్లు నేషనల్ అగ్రికల్చర్ ఇన్సూరెన్సు సంస్థ ప్రకటించింది. దీని ప్రకారం ఈ గ్రామాల పరిధిలోని 281 మంది రైతులకు రూ 32,63,684 అందాల్సి ఉంది. ఇప్పటికీ అది రైతులకు అందని ద్రాక్షగానే మారింది. ఏ రైతుకు పరిహారం వచ్చింది, ఏ బ్యాంకుకు వచ్చింది అనే విషయాలు తెలియడంలేదు.

పత్తికి వాతావరణ ఆధారిత బీమా చేసినా..

2016 ఖరీఫ్‌లో వాతావరణ ఆధారిత బీమా కింద గొల్లపల్లి మండలం అబ్బాపూర్, జగిత్యాల మండలం జగిత్యాల, కొడిమ్యాల మండలం ఆరెపల్లి, మల్యాల మండలం మల్యాల, మేడిపల్లి మండలం లింగంపేట, మెట్‌పల్లి మండలం మెట్ల చిట్టాపూర్, పెగడపల్లి మండలం వెంగళాయిపేట, రాయికల్ మండలం బోర్నపల్లి, వెల్గటూర్ మండలం ఎండపల్లి గ్రామాల్లో వేసిన పత్తి పంటకు నష్టం వాటిల్లినట్లు, ఇందుకు పరిహారంగా రూ.83 వేలు చెల్లించాలని బీమా సంస్థ నిర్ణయించింది. ఈ గ్రామాల పరిధిలోని 10 మంది రైతులకు పరిహారం రావాల్సినా ఎప్పుడు వస్తుంది, ఏ రైతులకు వస్తుంది, ఏ బ్యాంకులోకి వస్తాయి? అనే విషయాలు తెలియడం లేదు.

ప్రధానమంత్రి ఫసల్ బీమా సైతం అంతే..

ప్రధానమంత్రి ఫసల్ బీమా కింద 2016 ఖరీఫ్‌లో ఇబ్రహీంపట్నం మండల కేంద్రం, కోరుట్ల మండల కేంద్రంలో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లినందుకు పరిహారం ఇస్తున్నట్లు బీమా సంస్థ ప్రకటించింది. దాదాపు 42 మంది రైతులకు రూ 1,29,209 రావాల్సి ఉంది. ఇందులో ఎవరికి ఎంత వచ్చిందో తెలియడంలేదు. పరిహారం కోసం ఎదురుచూపులే మిగిలాయి.

ఎవరిది పాపం?

ఇటీవల కరీంనగర్, జగిత్యాలలో జరిగిన పలు సమావేశాల్లో పంట నష్టపరిహారం అందడంలేదనే విషయం చర్చకు వచ్చింది. ఈవిషయమై ప్రజాప్రతినిధులు వ్యవసాయాధికారులను మందలించారు. వాస్తవంగా ప్రీమియాన్ని బ్యాంకులు వసూలు చేసి ఇన్సూరెన్సు సంస్థకు అప్పగిస్తాయి. బ్యాంకులు లేదా ప్రభుత్వం ఆయా సంస్థల వెంబడి పడితేగానీ బీమా కంపెనీలు పరిహారం చెల్లించే పరిస్థితిలేదు. జిల్లా ఉన్నతాధికారులు సంబంధిత సంస్థలతో నేరుగా మాట్లాడితే రైతులకు మేలు జరిగి పరిహారం అందే అవకాశముంది.

వివరాలు అందించడం లేదు



రెండేళ్లలో కొన్ని మండలాల్లోని కొన్ని గ్రామాల్లోని రైతులకు నష్టపరిహారం వచ్చినట్లు వివరాలు ఉన్నాయి. అవి ఏ రైతులకు వచ్చాయనే దానిపై ఇన్సూరెన్సు సంస్థలు అందించడంలేదు. బ్యాంకులు ప్రీమియం వసూలు చేసి ఇన్సూరెన్సు సంస్థలకు ఇస్తాయి. బీమా సంస్థలు ఎప్పటికప్పుడు పూర్తి వివరాలు అందించాల్సి ఉన్నా అందించడం లేదు. రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లా.

–భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయాధికారి, జగిత్యాల

అసలేం జరుగుతోంది..!

సాక్షిప్రతినిధి, కరీంనగర్:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విధానాలపై ఉద్యమాలు చేస్తున్నా.. కాంగ్రెస్ పార్టీలో గ్రూపుల పోరు చల్లారడం లేదు. వలసలతో తెలుగుదేశం పార్టీ జిల్లాలో పూర్తిగా కుదేలైపోగా, టీఆర్‌ఎస్‌తోపాటు కాంగ్రెస్‌లోకి వలసలు సాగాయి. అయితే.. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన టీపీసీసీ, గురువారం కరీంనగర్‌లో జరిగిన ఉమ్మడి జిల్లాల డీసీసీలోనూ పరిశీలకులు గ్రూపుల పోరును ప్రస్తావించడం చర్చనీయాంశంగా మారింది. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం అధ్యక్షతన ఆ పార్టీ నేతల సమావేశం జరిగింది. రాష్ట్ర నాయకులు, జిల్లా పరిశీలకులుగా పి.నర్సింహారెడ్డి, బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్, గడుగు గంగాధర్ హాజరయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీ సీనియర్ నేతలు కొందరి మధ్య సమన్వయం లేకపోవడంపై ఇన్‌చార్జీలు తమ సందేశాల్లో ప్రస్తావించినట్లు సమాచారం. పూర్వ కరీంనగర్ జిల్లాలోని 57 మండలాలకు గాను చాలా మండలాల్లో కమిటీలు లేకపోగా, డీసీసీ కీలక భేటీకి కేవలం ఎనిమిది మంది మండల అధ్యక్షులు హాజరు కావడంపై ఇన్‌చార్జీలు ప్రస్తావించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. జిల్లాకు చెందిన పలువురు నేతలు మాట్లాడిన పిదప.. ఎవరి మధ్యనైనా విభేదాలు ఉన్నా పార్టీ శ్రేయస్సు దృష్ట్యా పూర్తిగా వీడాలని వారు సూచించినట్లు సమాచారం. గ్రూపులకు తెర వేయడం, ఏవైనా అభిప్రాయభేదాలుంటే తొలగించేందుకు పలువురితో విడివిడిగా మాట్లాడినట్లు తెలిసింది. మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌తో సమావేశానికి ముందు, తర్వాత ఇన్‌చార్జీలు వేర్వేరుగా మాట్లాడినట్లు సమాచారం.

ప్రజా సమస్యలపై సమరం..
ఉమ్మడి జిల్లాలో విస్తృత కార్యక్రమాలు..

టీఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై క్షేత్రస్థాయిలో ప్రజలను జాగృతం చేసి టీఆర్‌ఎస్ పార్టీపై సమరానికే కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (ఇందిరాభవన్)లో జరిగిన జిల్లా పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా ఇన్‌చార్జీలు నర్సింహారెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్, గడుగు గంగాధర్‌తోపాటు శాసనసభ్యులు టి.జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి డి.శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, కటకం మృత్యుంజయం తదితరులు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని.. అలాగే ఉమ్మడి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన తరువాత సాగునీటి ప్రాజెక్టుల అశాస్త్రీయ నిర్మాణాలు, ముంపు బాధితుల సమస్యలను ప్రధాన ఎజెండాగా చేసుకొని పోరాటం ఉధృతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. యథేచ్ఛగా సాగుతున్న ఇసుక మాఫియా, సహజ వనరుల దోపిడీపై దృష్టిసారించాలని, నేదునూర్ పవర్ ప్లాంట్, ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ, రుక్మాపూర్ లెదర్‌పార్క్ సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ ఆయా ప్రాంతాల్లో ప్రజలను ఆందోళనపథం వైపు తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. వేములవాడ, ధర్మపురి, కొండగట్టు, కాళేశ్వరం మొదలగు ప్రధాన దేవాలయాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీల వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని, సిరిసిల్ల టెక్స్‌టైల్స్ పరిశ్రమపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ విషయంపై పోరాటం ఉధృతం చేయాలని తీర్మానించారు.

బూత్ కమిటీలు, సోషల్ మీడియా కమిటీల ఏర్పాటు..

కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఏజెంట్లను నియమించి సోషల్ మీడియా కమిటీ నిర్మాణం, గ్రామ కమిటీల నియామకం ఇతర సంస్థాగత వ్యవహారాలపై దృష్టిసారించేలా కార్యకర్తలను సన్నద్ధం చేయాలని పార్టీ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జీలు నర్సింహారెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్, గడుగు గంగాధర్, సీఎల్పీ ఉపనేత టి.జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి డి.శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద, సుద్దాల దేవయ్య, అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, బొమ్మ వెంకటేశ్వర్లు, డి.శంకర్, రేగులపాటి రమ్యారావు, చల్మెడ లక్ష్మీనర్సింహారావు, ఆడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్యాట రమేశ్, తుమ్మేటి సమ్మిరెడ్డి, బడికెల రాజలింగం, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, సీహెచ్ విజయరమణారావు, కర్ర రాజశేఖర్, వీరబత్తిని శోభారాణితోపాటు వివిధ మండల, పట్టణ, నగర, నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మరో వివాదంలో మాజీ ఏఎస్సై మోహన్‌రెడ్డి

- జైల్లో సెటిల్‌మెంట్ ఘటన మరవకముందే మరో కేసు
- గట్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఏసీబీ
- మోహన్‌రెడ్డి, అతడి భార్య సహా ఏడుగురిపై కేసు
- 56కు చేరిన మోహన్‌రెడ్డిపై నమోదైన కేసుల సంఖ్య


బాధితుడు గట్టయ్య

సాక్షిప్రతినిధి, కరీంనగర్/కరీంనగర్‌క్రైం: తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మాజీ ఏఎస్సై బొబ్బల మోహన్‌రెడ్డిపై తాజాగా గురువారం అవినీతి నిరోధక శాఖ మరో కేసు నమోదు చేసింది. కరీంనగర్ జిల్లా కారాగారంలో నిబంధనలకు విరుద్ధంగా ములాఖత్‌లు నిర్వహించారన్న ఆరోపణలపై జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌ను బదిలీ చేసిన ప్రభుత్వం, మోహన్‌రెడ్డి, ఆయన బావ మరిదిని వరంగల్ సెంట్రల్ జైలుకు తరలించింది. వరంగల్ సెంట్రల్ జైలు నుంచి మోహన్‌రెడ్డిని ఏసీబీ కోర్టులో హాజరు పరచే నిమిత్తం ఈనెల 2న టీఎస్09–పీఏ1339 నంబర్ గల ఏసీ టాటాసుమో మఫ్టీలో ఉన్న పోలీసు కానిస్టేబుల్‌తో తీసుకురావడం కూడా వివాదస్పదమైంది. ఈ వ్యవహారం మరుగున పడకముందే కరీంనగర్‌కు చెందిన పోతర్ల గట్టయ్య అనే బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అడిషనల్ ఎస్పీ టి.సుదర్శన్‌గౌడ్ గురువారం ఐపీసీ 13(1) (డి) ఆర్/డబ్ల్యూ13/2, 120(బీ) ఆర్/డబ్ల్యూ 34 సెక్షన్ల కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఆయనపై 50 పైగా కేసులు నమోదు కాగా, సగం కేసులు చార్జ్‌షీట్లు దాఖలైన సమయంలో కొత్తగా వివాదాల్లో ఇరుక్కోవడం, కేసులు నమోదు కావడం చర్చనీయాంశం అవుతోంది.

‘తల్లి అంత్యక్రియలకు హాజరు కానివ్వ లేదు’.. ఫిర్యాదులో గట్టయ్య.. స్పందించిన అవినీతి నిరోధక శాఖ..

ఓ వ్యక్తికి ఏదైనా కేసుల్లో శిక్ష ఖరారైనా.. విచారణ ఖైదీగా ఉన్నా కుటుంబసభ్యులు చనిపోతే అప్పీల్‌కు వెళ్తే ఫెరోల్‌పై ఆ కార్యక్రమాలకు హాజరయ్యే అవకాశం న్యాయస్థానాలు కల్పించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. కానీ.. మాజీ ఏఎస్సై మోహన్‌రెడ్డి అందుకు అతీతంగా వ్యవహరించి డబ్బులు కట్టే వరకు తన తల్లి అంత్యక్రియలకు హాజరు కానివ్వలేదని కరీంనగర్ కోతిరాంపూర్‌కు చెందిన పోతర్ల గట్టయ్య ఏసీబీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. 8–7–166 నంబర్ గల ఆర్‌సీసీ బిల్డింగ్‌ను తనఖా పెట్టి అప్పు తీసుకుంటే.. అదనంగా తనకు చెందిన ఆస్తులను కూడా తాకట్టు పెట్టుకున్నాడని, చివరికి తన బినామీల పేరుమీద బలవంతంగా కరీంనగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జీపీఏ రిజిస్ట్రేషన్‌కు బదులు 1608/2013 ప్రకారం సేల్ రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని పేర్కొన్నారు. ఆయన అనుచరుడైన పర్మిందర్‌సింగ్‌ను ఇంటికి పంపించి బలవంతంగా బోయవాడలోని తన ప్రైవేట్ ఫైనాన్స్‌కు పిలిపించి వడ్డీ డబ్బులు కట్టాలని నిర్బంధించారని గట్టయ్య తెలిపారు. ‘ఇంటి వద్ద నా తల్లి కర్మకాండలు నిర్వహించాల్సి ఉంది.. తర్వాత వస్తాను..’ అన్న కూడా వినకుండా ‘వడ్డీ డబ్బులు కట్టి కర్మకాండ జరుపుకో’ అని ఆయన అకౌంటెంట్ జ్ఞానేశ్వర్ సమక్షంలో బెదిరించాడని, చేసేది లేక తన కొడుకు పోతర్ల పూర్ణేష్ అప్పుతెచ్చి తను విడిపించుకెళ్లాడని గట్టయ్య వివరంగా ఫిర్యాదులు పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై విచారణ జరిపిన ఏసీబీ కరీంనగర్ అడిషనల్ ఎస్పీ టి.సుదర్శన్ మోహన్‌రెడ్డితోపాటు ఇట్టెడి శ్రీపాల్‌రెడ్డి, బానాల రమణారెడ్డి, బొబ్బల లత, బొబ్బల అక్షయ్‌రెడ్డి, ఇట్టెడి సంగీత, ఇట్టెడి ఎల్లారెడ్డిపై కేసు నమోదు చేశారు.

మోహన్‌రెడ్డి కేసులో ఎన్నో మలుపులు.. 26 నెలలుగా సాగుతున్న విచారణలు..

మోహన్‌రెడ్డి ఉదంతం 2015 అక్టోబర్ 29న కెన్‌క్రెస్ట్ విద్యాసంస్థ అధినేత రామగిరి ప్రసాద్‌రావు ఆత్మహత్యతో వెలుగుచూసింది. తన చావుకు కారణం ఏఎస్సై మోహన్‌రెడ్డి, పీవీఆర్ కశ్యప్, బీఆర్‌రావు కారణమంటూ సూసైడ్ నోటు రాయడంతోపాటు ప్రసాద్‌రావు భార్య గోమతిప్రసాద్ ఫిర్యాదు మేరకు పై ముగ్గురిపై కరీంనగర్ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో 2015 అక్టోబర్ 29న 306 కేసు నమోదు చేశారు. ఈ సమయంలో ఎస్సై శిక్షణలో ఉన్న మోహన్‌రెడ్డిని అత్యంత నాటకీయ పరిణామాల మధ్య అదే నెల అక్టోబర్ 31న అదుపులోకి తీసుకుని విచారించిన అనంతరం నవంబర్1న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. జిల్లా కోర్టు మోహన్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్ విధించింది. ఇదే సమయంలో బాధితులు పెద్ద ఎత్తున బయటకు వచ్చి జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేయడం ప్రారంభించారు. బాధితులు పెరిగిపోవడంతో బొబ్బల మోహన్‌రెడ్డి కేసును 2015 నవంబర్ 3న ఉన్నతాధికారులు సీఐడీ విభాగానికి బదిలీ చేసింది. 2015 నవంబర్ 4న సీఐడీలో ఏఎస్సై హోదాలో ఉన్న మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బాధితులు పెరిగిపోవడంతోపాటు రాష్ట్రంలోని పలువురి పోలీసు అధికారులకు బినామీలు ఉన్నారనే ఆరోపణలు రావడంతో 2015 నవంబర్ 6 నుంచి నాలుగు రోజులపాటు కోర్టును అనుమతితో సీఐడీ అధికారులు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ విచారణలో తన ప్రైవేట్ ఫైనాన్స్‌లో పెట్టుబడి పెట్టిన పలువురి అధికారులు పేర్లు బయటకు వచ్చాయి. 18 పేజీలో కూడిన మోహన్‌రెడ్డి వాంగ్మూలాన్ని 631 సెల్ నంబరను స్వాధీనం చేసుకున్నట్లు కోర్టుకు సమర్పించి రిమాండ్ షీట్‌లో అధికారులు పేర్కొన్నారు. తనకు ఫైనాన్స్‌లో పలువురు పెట్టుబడులు పెట్టారని, కొందరు పోలీసు అధికారులు సహకరించారన్న ఆరోపణలపై కొందరు అధికారులు బదిలీ చేయగా మరికొందరిపై సస్పెన్షన్ వేటు వేసింది. జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్లలో మోహన్‌రెడ్డిపై అతని అనుచరులు, బంధువుల పేరు మీద 48 కేసులకు పైగా నమోదు కాగా 43 కేసులను అప్పటి జిల్లా ఎస్పీ జోయల్‌డెవిస్ సీఐడీకి బదిలీ చేశారు. కొత్తగా 56వ కేసును ఏసీబీ అధికారులు నమోదు చేయడం, 2017 ఏప్రిల్ 7న ఏకకాలంలో నాలుగు జిల్లాల్లో దాడులు జరిపి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపగా, ఆ తర్వాత కూడా మోహన్‌రెడ్డిపై ఫిర్యాదుల పరంపర సాగుతోంది.

యువతిపై లైంగికదాడి

జగిత్యాలక్రైం: మండలంలోని వెల్దుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని బావోజీపల్లిలో యువతిపై లైంగికదాడి జరిగింది.ఈ ఘటన బుధవారం జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వెల్దుర్తికి చెందిన యువతి (22) బుధవారం తన బంధువుల ఇంట్లో బీడీలు చేసుకుని రాత్రి 9గంటలకు ఇంటికి వస్తుండగా అదే కాలనీకి చెందిన మోకల ప్రసాద్ బలవంతంగా లాక్కెళ్లి లైంగికదాడి చేశాడు. గురువారం బాధితురాలి కుటుంబ సభ్యులు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

హత్యకేసులో నలుగురికి జీవితఖైదు

కరీంనగర్ లీగల్/ కోల్‌సిటీ: గోదావరిఖని ఐబీ కాలనీలో బోయిని ప్రశాంత్ ఉరఫ్ సన్నీ అనే యువకుడిని హత్య చేసిన కేసులో నలుగురికి యావజ్జీవ కారగార శిక్ష విధిస్తూ.. గురువారం కరీంనగర్ 5వ అడిషనల్ జిల్లా సెషన్ కోర్టు జడ్జి తీర్పు ఇచ్చారు. గోదావరిఖని సప్తగిరి కాలనీకి చెందిన ప్రశాంత్‌ను 2014 నవంబర్ 11న పాతకక్షలతో కల్యాణ్‌నగర్‌కు చెందిన దాసరి చందు, వినోభానగర్‌కు చెందిన సలిగంటి శ్రీకాంత్, గాంధీనగర్‌కు చెందిన నాయిని దినేష్‌కుమార్, ఎండీ ఆవేజ్ హత్య చేశారు. అప్పటి సీఐ సీహెచ్ శ్రీధర్ వీరిపై కేసు నమోదు చేయగా, డీఎస్పీ ఎస్.మల్లారెడ్డి చార్జిషీటు దాఖలు చేశారు. ప్రస్తుత ఏసీపీ అపూర్వరావు ఆధ్వర్యంలో వన్‌టౌన్ సీఐలు జి.కృష్ణ, ఎ.మహేందర్, కోర్టు కానిస్టేబుల్ ఎస్.రాధాకృష్ణ, రామ్మోహనాచారి 16 మంది సాక్షులను 5వ అడిషనల్ జిల్లా సెషన్ కోర్టులో ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీవీ రమణారావు కేసును కోర్టులో వాదించగా, జడ్జి నలుగురు నిందితులకు 14 సంవత్సరాలు యావజ్జీవ కారాగార శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.1500 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

మాయల మాంత్రికుడు ఇక లేడు..

- అనారోగ్యంతో సంపత్‌రెడ్డి మృతి
- పరామర్శించిన అడిషనల్ డీసీపీ శ్రీనివాస్


మ్యాజిక్ చేస్తున్న సంపత్‌రెడ్డి (ఫైల్)

వీణవంక(హుజూరాబాద్): మాయల మాంత్రికుడు ఇక లేరు. మంత్రాలు లేవు, తాయత్తులు లేవు అని మూఢనమ్మకాల నిర్మూలనే ధ్యేయంగా ఇంద్రజాల ప్రదర్శన ద్వారా గుర్తింపు పొందిన వైద్యుల సంపత్‌రెడ్డి(42) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సంపత్‌రెడ్డి కొద్ది రోజులుగా డెంగ్యూ, శ్వాస కోశవ్యాధితో బాధపడుతున్నాడు. ఎన్ని ఆస్పత్రులు తిరిగినా నయం కాలేదు. గురువారం స్వగ్రామంలో తుదిశ్వాస విడిచాడు. విషయం తెలిసిన కరీంనగర్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, హోంగార్డు ఆర్ఐ శేఖర్, ఎస్సై కృష్ణారెడ్డిలు సంపత్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రూ.5వేల ఆర్థికసాయం అందించారు.

హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తునే

సంపత్‌రెడ్డి హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తూనే మ్యాజిక్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. కరీంనగర్ పోలీస్ కళాజాత బృందంలో సభ్యుడిగా ఎనిమిదేళ్లు పని చేశాడు. సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలపై ఇంద్రజాల ప్రదర్శనలు ఇచ్చేవాడు. జాతీయ స్థాయిలో సుమారు 6వేల ప్రదర్శనలు ఇచ్చాడు.

అ నలుగురు ఎక్కడా..?

- సురేశ్ ముఠాకోసం పోలీసుల అన్వేషణ
- రంగంలోకి నాలుగు బృందాలు

జమ్మికుంట(హుజూరాబాద్): ఫేక్‌చెక్కు తయారీ కేసులో ప్రధాన సూత్రదారి అయిన యాంసాని సురేశ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. రెండు రోజులుగా పోలీసులు జమ్మికుంటలో మకాం వేసి వివరాలు సేకరిస్తున్నా రు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు పోలీసుల అదుపులో ఉండగా సురేశ్, శ్యాంసుందర్, మరో ఇద్దరిని పట్టుకునేం దుకు హైదరాబాద్ నాచారం సీఐ విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు బృందాలు జమ్మికుంట, వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాల్లో గాలిస్తున్నారు.

చెక్కుపై లోతుగా విచారణ

బెంగళూర్‌కు చెందిన కంపనీ పేరుతో ఫేక్‌చెక్కు తయారు చేసి రూ.8 కోట్లు శ్యాంసుందర్ పేరుతో రాసింది సురేశేనని పోలీసుల విచారణలో తెలినట్లు సమాచారం. అసలు సురేశ్‌కు ఆ చెక్కు ఎక్కడిది..? కంపెనీ అకౌంట్ నంబర్ ఏలా తెలిసింది అనే వివరాలపై ఆరా తీస్తున్నారు.

ఇసుక లారీ ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలు


గాయపడిన కిషన్

సిరిసిల్లక్రైం: సిరిసిల్లలోని కొత్త పెట్రోల్ బంకు వద్ద ఇసుక లారీ ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలయ్యాయి. ఎల్లారెడ్డిపేట మండలం గుండారంకు చెందిన కిషన్(50) కొత్తపెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న బైక్ షోరూంలో తన ద్విచక్రవాహనాన్ని సర్వీసింగ్ చేసుకోవడానికి వచ్చాడు. రోడ్డు దాటుతుండగా అటువైపుగా వస్తున్న ఇసుక లారీ ఢీకొట్టింది. దీంతో అతడి కాలుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఏరియా ఆస్పత్రికి తరలించారు. పెట్రోల్‌బంకు వద్ద ఇష్టారాజ్యంగా లారీలు, టిప్పర్ అగిఉండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు.

ఆటోబోల్తా.. ఒకరు మృతి


గంగయ్య

వేములవాడఅర్బన్: మండలంలోని నూకలమర్రి శివారులో ఆటో బోల్తాపడి ఒకరు మృతి చెందగా.. ముగ్గురు గాయపడ్డారు. మండలంలోని చెక్కపల్లికి చెందిన చొప్పరి లక్ష్మీరాజం ఆటో కొనుగోలు చేసేందుకు బంధువైన చొప్పరిగంగయ్య(70)ను తీసుకుని గురువారం ఫాజుల్‌నగర్‌కు వెళ్లారు. అక్కడ సెకండ్ హ్యాండ్ ఆటో కొనుగోలు చేశారు. తిరుగు ప్రయాణంలో ఇద్దరు ప్రయాణికులను ఎక్కించుకున్నారు. నూకలమర్రి శివారుకు రాగానే ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఆటోలోని వారందరూ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని సిరిసల్ల ఆస్పత్రికి తరలించగా గంగయ్య చికిత్స పొందుతూ మృతిచెందాడు. రూరల్‌ఎస్సై రాజశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి


మల్లవ్వ మృతదేహం

చొప్పదండి: మండలంలోని కొలిమికుం ట శివారులో జరిగిన రో డ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందింది. కొలిమికుంటకు చెందిన తాటికొండ మల్లవ్వ (75) గ్రామంలోని తన ఇంటి నుంచి బయటకు వెళ్లి ప్రధాన రహదారి దాటుతుండగా చొప్పదండి నుంచి కరీంనగర్ వెళ్తున్న ఆటో ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

విషజ్వరంతో వార్డుసభ్యుడి మృతి


నూనె నగేశ్ (ఫైల్)

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం హన్మంతునిపేటకు చెందిన నూనె నగేశ్(38) విషజ్వరంతో గురువారం మృతిచెందాడు. రాంపల్లి పంచాయతీ స భ్యుడైన నగేశ్ పదిరోజులుగా జ్వరంతో బాధపడు తున్నాడు. ఈ క్రమంలో పెద్దపల్లి, కరీంనగర్, హైదరాబాద్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుంటున్నాడు. పరిస్థితి విషమించి గురువారం మృతి చెం దాడు. నగేశ్ మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ–కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

గుంటూరు/కరీంనగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

30.2°/16.0° / 29.6°/12.5°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్–2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143– ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.
సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి సన్నిధిలో గురువారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 7 గంటలకు అందిన సమాచారం ప్రకారం గదుల వివరాలు .

కాంప్లెక్స్‌పేరు	ఖాళీల సంఖ్య	అద్దె (రూ.లలో)
అమ్మవారు కాంప్లెక్స్	05	1.000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	23	750
నందీశ్వర సాధారణ	31	350
రాజేశ్వరపురం ఏసీ	03	750
రాజేశ్వర పురం సాధారణ	09	350
లక్ష్మీగణపతి	38	250
పార్వతీపురం స్పెషల్	18	500
పార్వతీపురం సాధారణ	17	200
శివపురం	40	150
శంకరపురం	50	50

పులిహోర లడ్డూ .లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.
– వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	120	బోన్‌లెస్	:	350
చికెన్	:	150	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	170			- కరీంనగర్



టమాటాలో సస్యరక్షణ చర్యలు

వ్యవసాయ విస్తీర్ణాధికారి శివరాం

Padi-Panta

వీణవంక(హుజురాబాద్): 'టామాటా' అన్ని కాలాల్లో పండించే ముఖ్యమైన కూరగాయ పంట. ప్రతి కూరలో టమాటా వేస్తేనే రుచికరం. ఈ పంట ఏడాదంతా కాస్తుండటంతో రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు. మార్కెట్లో ఎక్కడ చూసినా ఎక్కువగా కనిపించేది టమాటానే..ఈ పరిస్థితుల్లో పురుగు ఆశించే అవకాశం ఎక్కువ. రైతులు ఎప్పటికప్పుడు పురుగు ఉధృతి ముందే గమనించి నివారణ చర్యలు చేపడితే దిగుబడి ఎక్కువగా పొందవచ్చని వ్యవసాయ విస్తీర్ణాధికారి శివరాం సూచిస్తున్నారు.



శివరాం, ఏఈవో, వీణవంక

తెగుళ్లు..

టమాటాలో ముఖ్యంగా ఆకుముడుత తెగులు వ్యాప్తి చెందుతుంది. ఆకుల మీద, కాండం, కాయల మీద గోదుమ రంగుతో కూడిన మచ్చలు ఏర్పడి క్రమేణ ఆకులు ఎండిపోతాయి. మొక్కదశలో ఉన్నప్పుడు ఎప్పుడైన పంటను ఆశించవచ్చు. నివారణకు మాంకోజెట్ 2గ్రాములు లేదా కాప్టాన్ 3గ్రాములు లీటరు నీటిలో కలిపి 16రోజుల వ్యవధిలో 3నుంచి 4సార్లు పిచికారీ చేయాలి.

పచ్చదోమ..

టమాటాను ఆశించే పురుగుల్లో పచ్చదోమ ఒకటి. ఆకులు అడుగుభాగం నుంచి రసాన్ని పీల్చడం వల్ల ఆకుల చివర్ల పసుపు పచ్చగా మారి క్రమేపి ఆకు అంత ఎర్రబడిపోతాయి. నివారణకు మిథైల్ డెమటాన్ 2మీ.లీ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

కాయతొలుచు పురుగు....

చేనును ఆశించే ముఖ్యమైన పురుగుల్లో కాయ తొలుచు పురుగు ప్రధానమైనది. ఈ పురుగు మొక్కలను ఆశించి ఆకులను కాయలను తినేస్తాయి. దీని ఉధృతి ప్రస్తుతం ఎక్కువగా ఉంది. కాయలు తెంపే సమయంలో నాశనం చేస్తాయి. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఒక్కో సమయంలో పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉంటుంది. దీని నివారణకు ఎర పంటగా బంతి మొక్కలను వేసుకోవాలి. పురుగు ఆశిస్తే మోనోక్రోటోఫాస్ మందును పిచికారీ చేయాలి. ఎకరాకు నాలుగు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకుంటే మంచిది.

వైరస్ తెగుళ్లు..

టమాటాలో రెండు రకాల వైరస్ తెగుళ్లు ఎక్కువగా కనిపిస్తాయి. టుబాకో మొజాయిక్, స్పాటెడ్ విల్ట్ వైరస్ వ్యాప్తి చెందుతాయి. ఈ వైరస్ సోకడం వల్ల మొక్కలు గిడుసుబారి, పూత పిందె పుట్టక ఎండిపోతాయి. ఈ వైరస్ తెగులును వ్యాప్తి చెందించే తామర, పునుబంక పురుగుల నివారణకు డైమిథోయేట్ 2మీ.లీ ద్రావణాన్ని లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.



టమాటా చేను



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	140	170

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు



ట్రాఫిక్ సిగ్నల్స్ జాడేది..?

- జిల్లా కేంద్రంలో సిగ్నల్స్ కరువు
- తరచూ ప్రమాదాలు
- ప్రతిపాదనలు బుట్టదాఖలు

జగిత్యాల టౌన్ : జగిత్యాల జిల్లా కేంద్రంగా అవతరించి ఏడాది గడిచిన ఇప్పటికీ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయలేదు. రద్దీ ప్రాంతాలైన కొత్తబస్టాండ్, పాతబస్టాండ్, తహసీల్ చౌరస్తాలో, టవర్‌సర్కిల్‌లో సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. ఉమ్మడి జిల్లా కరీంనగర్‌లో అతిపెద్ద పట్టణంగా గుర్తింపు పొందిన జగిత్యాలలో సిగ్నల్స్ లైట్స్ లేకపోవడం విడ్డూరమే అవుతోంది. జిల్లాగా మారిన తర్వాత పట్టణ జనాభా పెరుగుతోంది. జిల్లా కేంద్రానికి రాకపోకలు అధికమవుతున్నాయి. కానీ దానికనుగుణంగా సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు,వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

సిగ్నల్స్ లేని కొత్త బస్టాండ్ చౌరస్తా



సిగ్నల్స్ లేక ప్రమాదాలు

జగిత్యాల పట్టణం గ్రేడ్–1 మున్సిపాల్టీగా అవతరించి ఏళ్లు గడుస్తున్నాయి. అయినా అభివృద్ధి మాత్రం అంతంతమాత్రంగానే ఉంది. పట్టణంలో జనాభా లక్షకు పైగా ఉంది.పటణంలో మొత్తం 25 వేల ఇళ్లు ఉండగా సెంటర్ పాయింట్ టవర్‌సర్కిల్ నుంచి చుట్టూ మూడు కిలోమీటర్ల మేరకు విస్తరించి ఉంది. పట్టణంలో ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సైతం ఏర్పాటు చేశారు. మాస్టర్ ప్లాన్ లేకపోవటంతో ఇరుకైన రోడ్లతో పార్కింగ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పాటు, పట్టణంలోని ప్రధాన సెంటర్లలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వాటిని ఏర్పాటు చేయాలని ప్రజలు మున్సిపాల్టీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిచోట ట్రాఫిక్ పోలీసులను నియమించినప్పటికీ సిగ్నల్స్ లేక ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయలేకపోతున్నారు.

ప్రతిపాదనలు ఉన్నా... ఆచరణ లేదు

గత కౌన్సిల్‌లో పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు ప్రతిపాదనలు తీసుకొచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఎక్కడ కూడా ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు చొరవ చూపి ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాఫిక్ అస్తవ్యస్తం..



జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ఇటీవలే జిల్లాగా రూపుదిద్దుకున్న జగిత్యాలలో ఇప్పటికైనా ట్రాఫిక్ సిగ్నల్స్, లైట్స్ ఏర్పాటు చేయాలి. ఎస్పీ కార్యాలయాలు ఉన్న చోట కనీసం సిగ్నల్స్ లేకపోతే ఇబ్బందికరంగా ఉంటుంది.

– బొక్కల రమేష్, జగిత్యాల

ప్రమాదాలు జరుగుతున్నాయి



జిల్లా కేంద్రంలో ప్రధాన కేంద్రాలైన యావర్ రోడ్డు, కొత్తబస్టాండ్, పాతబస్టాండ్లలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు ఉన్నప్పటికీ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. దీంతో ప్రమాదాలు తగ్గే అవకాశముంది.

– బొల్లపెల్లి గోపి, జగిత్యాల

ప్రమాదకరంగా చెట్టు



జగిత్యాల నుంచి రాయికల్‌కు వెళ్లే రహదారిలో ఓ వృక్షం ఎండిపోయి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి వృక్షాన్ని తొలగించాలి.

– పవన్‌కుమార్, జగిత్యాల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన

మా ఫోన్ నంబర్ : 9705346639

న్యూస్ బాక్స్

దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

జగిత్యాల టౌన్: మహారాష్ట్రలోని కోరెగావ్‌లో దళితులపై జరిగిన దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ధరూరి రమేశ్‌బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులపై దాడులు జరగకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు అవలంభించాలని, దాడికి పాల్పడిన వ్యక్తులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లి శేఖర్, దుర్గయ్య, చంద్రయ్య, జీవన్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జగిత్యాల: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలు కృషి చేయాలని టీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్‌కుమార్‌అన్నారు.పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరు పట్టణాల్లో సమస్యలుంటే దృష్టికి తీసుకురావాలని, కోరారు. అనంతరం 18 మందికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.3.28 లక్షల విలువ గల సీఎం రీలిఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. గట్టు సతీశ్, వెంకటేశ్వర్‌రావు, మార్కెట్ చైర్‌పర్సన్ శీలం ప్రియాంక, ఏనుగుల నిర్మల,పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

జగిత్యాల టౌన్: విద్యుత్ సంస్థల్లో ఉద్యోగాల భర్తీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ నేతాజీ జూనియర్ కళాశాలలో టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సింగం భాస్కర్, ఎండీ. యాకూబ్, ఉదయ్‌కిరణ్, గంగాధర్ పాల్గొన్నారు

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

రాయికల్: మండలంలోని అల్లీపూర్‌లో జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ గోపి మాదవి మాట్లాడుతూ రైతుల కోసం పోరాటం చేస్తున్న ఏకైక వ్యక్తి జీవన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అత్తినేని గంగారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రైతుల ఆత్మహత్యలతో వ్యవసాయ సంక్షోభం



మహిపాల్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న జీవన్‌రెడ్డి

సారంగాపూర్: రైతుల ఆత్మహత్యలతో వ్యవసాయంలో పెనుసంక్షోభం ఏర్పడిందని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. సారంగాపూర్‌లో అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న యువరైతు అత్తిని మహిపాల్ కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో కనీసం పెట్టుబడులు రాకపోవడంతో రైతులు మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. రెండు నెలల్లో ఒక్క సారంగాపూర్ మండలంలోనే నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. రైతుల ఆత్మహత్యల కారణంగా వ్యవసాయ రంగంలో పరోక్షంగా సంక్షోభం నెలకొందని, దీనిని అధిగమించడానికి ప్రభుత్వం రైతులకు భరోసా ఇవ్వాలన్నారు. దోమపోటుతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వకపోవడంతో ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. రైతాంగాన్ని ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంటలపై వీలైనంత బోనస్ ఇచ్చే కార్యక్రమాన్ని పరిశీలించాలని సూచించారు. ఆయన వెంట జెడ్పీటీసీ భూక్య సరళ, వైస్‌ఎంపీపీ కోండ్ర రాంచంద్రారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ. ఇబ్రహీం, మాజీ సర్పంచ్ న్యారబోయిన గంగాధర్, నాయకులు వురుమల్ల లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల రాజిరెడ్డి, లక్ష్మీరాజం ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

రాయికల్: బీసీ, ఎస్సీ,ఎస్టీలకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి పథకంపై రాయికల్‌లోని దళితసంఘ నాయకులు కరపత్రం రూపొందించగా గురువారం స్థానిక గాంధీచౌక్ వద్ద ఆవిష్కరించారు.నాయకులు ఈదుల లక్ష్మణ్, బెక్కం తిరుపతి, కాయతి శంకర్, దులూరి ప్రసాద్, నాయకులు రాజశేఖర్, వేములు లక్ష్మీనారాయణ, రాజు, రాజేష్, గణేష్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఎస్సారెస్పీ నీటితో చెరువులు నింపాలి



జగిత్యాలరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటల్లో నీరు లేకపోవడంతో పశువులకు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎస్సారెస్పీ నీటితో చెరువులు, కుంటలు నింపుకునేలా అధికారులు చొరవ చూపాలి. మీద ఉన్న రైతులు నీటిని వృథా చేయకుండా, చౌర్యం చేయకుండా చూడాలి. ప్రస్తుతం వస్తున్న ఎస్సారెస్పీ నీరు దిగువ రైతులకు అందేలా చర్యలు చేపట్టాలి.

– జకమొకల మల్లారెడ్డి, అర్పపల్లి

కేటీఆర్‌ను కలిసిన శంభీపూర్ రాజు



ఎమ్మెల్సీ, టీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్ రాజు జన్మదినం సందర్భంగా గురువారం మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన వెంట ఎంపీ బాల్కసుమన్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

హమ్ భారత్‌కి సంతాన్ హై

• ప్రపంచ యువతకు వివేకానంద ఆదర్శం • శాంతిదూత, గాంధేయవాది డా.సుబ్బారావు

పెద్దపల్లిఅర్బన్: ఐక్యరాజ్య సమితిలో ఉన్న 193 దేశాల్లో భారత్ గొప్ప దేశమని గాంధేయవాది, శాంతిదూత, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ సేలం నంజుందెయ్య సుబ్బారావు అన్నారు. గాయత్రి విద్యా సంస్థలు, నేషనల్ యూత్ ప్రాజెక్ట్ తెలంగాణ సంస్థలు సంయుక్తంగా స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో గురువారం నిర్వహించిన జాతి నిర్మాణంలో యువత అనే అంశంపై ఆయన ప్రసంగించారు. దేశంపట్ల తన దృక్పథాన్ని ప్రపంచానికి చాటి, యువతలో ఉత్తేజాన్ని నింపిన స్వామి వివేకానంద ఆదర్శనీయమన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం కులాలు, మతాల పేరుతో విభజించాలని చూస్తున్న ముష్కరుల నుంచి దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడే బాధ్యతను యువత చేపట్టాలన్నారు. విభిన్న సంస్కృతులకు నిలయమైన భారతదేశంలో 17 అధికారిక భాషలతో పాటు వివిధ రకాల ఆచార వ్యవహారాలు కొనసాగటం మన దేశ గొప్పతనమని పేర్కొన్నారు. దేశంలో మనుగడ సాగిస్తున్న ప్రతీ ఒక్కరూ భరతమాత సంతానమేనని, అందులో ఎలాంటి సందేహాలకు తావుండకూడదని స్పష్టం చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల భాషా, సంస్కృతులపై చేసిన ప్రదర్శన అందరిలో దేశభక్తిని రగిలించింది. నిర్వాహకులు నరేంద్రబాయి, మేర్గ శంకర్, ఎల్లంకి శ్రీనివాస్, రామకృష్ణ, గంట నారాయణ, కావేటి రాజ్ గోపాల్, కంకటి శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుబ్బారావు

ఆడపిల్లలను మగవారితో సమానంగా చూడాలి

• బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర చైర్మన్ విజయలక్ష్మి



మాట్లాడుతున్న విజయలక్ష్మి

కరీంనగర్‌సిటీ: ఆడపిల్లలను మగవారితో సమానంగా చూడాలని బీజేపీ బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర చైర్మన్ విజయలక్ష్మి కోరారు. గురువారం కరీంనగర్ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను పురిటిలోనే తొలగించుకుంటుండడం బాధాకరమన్నారు. సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని గుర్తు చేశారు. ఆడపిల్లలను సమాజంలో గర్వంగా బతికేలా చూడాలని, అందుకు ప్రతీ తల్లిదండ్రులు చదివించాలని కోరారు. కరీంనగర్‌లోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల్లో చిన్నపిల్లలకు దొడ్డుబియ్యం, చిన్నపాటి గ్రుడ్లు అందించడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ సన్నబియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. అదే విధంగా ప్రభుత్వ బాలికల పాఠశాలను సందర్శించి ఉన్నత చదువులు, తదితర అంశాలపై విద్యార్థినుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆమె వెంట బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుజాత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాళ్లు దామెర మాధవి, వెల్గం రాజు, రేణుక, ఎఫ్‌సీఐ డైరెక్టర్ ఉప్పు రవి, జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లపెల్లి హరికుమార్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొండూరి అనిల్, నాయకులు ఇసాక్. నరేందర్ ఉన్నారు.

కాకతీయ కాలువను పరిశీలించిన సీఈ

మానకొండూర్: ఎస్సారెస్పీ కాకతీయ ప్రధాన కాలువతో పాటు, ఉప కాలువలను ఎస్సారెస్పీ చీఫ్ ఇంజినీర్ (సీఈ) శంకర్ పరిశీలించారు. ఎల్ఎండీ నుంచి దిగువకు నీటిని విడుదల చేసిన విషయం తెలిసిందే. గురువారం తిమ్మాపూర్, మానకొండూర్, వీణవంక, శంకరపట్నం మండలాల పరిధిలో డీబీఎం 6, 07, డీబీఎం12, 13, వాటి పరిధిలోని 4ఎల్, 6ఎల్ కాలువలను పరిశీలించారు. ఇటీవల ఉప కాలువల పరిధిలో జరిగిన మరమ్మతు వివరాలలు తెలుసుకున్నారు. ఆయా కాలువల పరిధిలో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ, లైనింగ్ పనులు పరిశీలించారు. రైతులు కాలువలకు గండ్లు పెట్టకుండా చూడాలని, చివరి భూములకు సాగునీరందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఈఈ శ్రీనివాస్, డీఈ అస్మత్ అలీ, జేఈ రాంబాబు ఉన్నారు.

నేడు గిరిజన రైతుల సదస్సు

జగిత్యాల అగ్రికల్చర్: మండలంలోని పొలాస వ్యవసాయ పరిశోధన స్థానంలో శుక్రవారం చిత్రవేణిగూడెంలోని గిరిజన రైతులకు నూనెగింజల పంటలపై సదస్సు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ కన్వీనర్ కిరణ్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశోధన స్థానం ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ పద్మజతో పాటు సీనియర్ శాస్త్రవేత్త వెంకటయ్య ఇతర శాస్త్రవేత్తలు పాల్గొని అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.

టీఆర్‌ఎస్ సర్కార్‌లో దళితులపై కేసులు

• ఎమ్మెల్యే రమసమయితో గద్దపాక దళిత కాలనీ మహిళల వాదన

శంకరపట్నం(మానకొండూర్): టీఆఎస్ ప్రభుత్వంలో కరెంటోళ్లు దళితులను జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని గద్దపాక గ్రామ దళిత కాలనీ మహిళలు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మొరపెట్టుకున్నారు. గురువారం సింగిల్ విండో గోదాం ప్రారంభించిన ఎమ్మెల్యేకు దళిత కాలనీ మహిళలు ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారులు జారీ చేసిన నోటీసులు చూపించారు. మీటర్లు బిగించుకోవాలని ఎమ్మెల్యే సూచించడంతో 50 ఏళ్లనుంచి ఎప్పుడూ కరెంట్ బిల్లులు కట్టలేదు. గిప్పుడు బిల్లులు కట్టకుంటే జైలుకు పంపుతామని అధికారులు బెదిరిస్తున్నారని, టీఆర్‌ఎస్ సర్కార్‌లో కేసులు పెడుతున్నారని ఆరోపించారు. నిబంధనల ప్రకారం మీటర్లు బిగించుకుంటనే న్యాయం చేపిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



ఎమ్మెల్యేతో వాగ్వాదం చేస్తున్న మహిళలు

జూడో పోటీల్లో ప్రతిభ



నవ్య


కరీంనగర్ స్పోర్ట్స్: ఢిల్లీలో జరుగుతున్న 63వ జాతీయస్థాయి పాఠశాలల అండర్ -14 జూడో చాంపియన్ షిప్ పోటీల్లో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలకు చెందిన పి.నవ్య సత్తా చాటింది. 36 కేజీలలోపు విభాగంలో త్రిపుర రాష్ట్రానికి చెందిన క్రీడాకారిణితో హోరాహోరిగా తలపడి రజత పతకం సాధించింది. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జి.అశోక్ కుమార్, జూడో సంఘం అధ్యక్ష,కార్యదర్శులు కడారు అనంతరెడ్డి, గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, కోచ్ రవిమాత్రె, స్పోర్ట్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఫహీం, స్టేడియం సూపరింటెండెంట్ సిద్దారెడ్డి, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

అలిశెట్టి పురస్కారానికి బూర్ల ఎంపిక



వెంకటేశ్వర్లు

సప్తగిరికాలనీ(కరీంనగర్): తెలంగాణ రచయితల వేదిక కరీంనగర్ జిల్లా శాఖ అభ్యుదయ సాహిత్యంలో అత్యంత కృషి చేస్తున్న వారికి ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేస్తున్న విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ స్మారక సాహిత్య పురస్కారానికి తెలుగు సహాయ ఆచార్యులు, రచయిత బూర్ల వేంకటేశ్వర్లు ఎంపికయ్యారు. వాకిలి, రంగుల విల్లు, పెద్ద కచ్చురం, బాయి గిర్క మీద ఊరపిశ్క, రెండు పక్షులు ఒక జీవితం తదితర కవితా సంపుటాలను వెలువరించి సాహితీ రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారు. జిల్లా శాఖ అధ్యక్షుడిగా కొనసాగిన కాలంలో ఎన్నో నూతన కార్యక్రమాలను శ్రీకారం చుట్టారు. ఈ నెల 12న అలిశెట్టి జయంతి సందర్భంగా రూ. 5వేల నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అందజేస్తారని జిల్లా అధ్యక్షుడు కూకట్ల తిరుపతి తెలిపారు.





"అంగన్‌వాడీ సెంటర్లు అనుకున్న లక్ష్యాన్ని అందించడం లేదు. కేవలం చిన్న పిల్లలను రెండు మూడు గంటలు కూర్చోబెట్టి పంపించే కేంద్రాలుగా మారిపోయాయి. అసలు తొలి సంరక్షణ విద్య చాలా సెంటర్లలో కొనసాగడం లేదు. కేవలం ఆహారం పెట్టేసి ఇళ్లకు పంపుతున్నారు."

అంగన్‌వాడీలా!

కనీస సౌకర్యాలు లేని అంగన్‌వాడీ సెంటర్లు.. సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సిరిసిల్ల నుంచి ఆసరి మహేశ్:

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం నివేదికలు పైఅధికారులకు పంపడం, అంతా సవ్యంగా జరుగుతోందని వాళ్లు మిన్నకుండడం జరిగిపోతోంది.

కనీస సౌకర్యాలేవీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు. కానీ ఆ కేంద్రాల్లో కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల సౌకర్యాల లేమి ఉంది. టైంటేబుల్‌లో పిల్లలు నిద్రించేందుకు సమయాన్ని కేటాయించిన అధికారులు అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మరో కారణం. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఆయాలు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్రాల పనితీరును పర్యవేక్షణ చేసే అధికారుల పోస్టులూ ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, సభలు, సమావేశాలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, టీచర్లను వినియోగించడం కూడా సెంటర్ల నిర్వహణకు ఇబ్బందిగా మారింది.



చిన్న పిల్లలకూ దొడ్డు బియ్యమేనా?

వసతి గృహాల్లో, పాఠశాలల్లో సన్నబియ్యం భోజనం అందిస్తూ, చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు దొడ్డు బియ్యంతో కూడిన ఆహారం అందించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక గుడ్డు విషయంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారులు పౌల్ట్రీలో మిగిలిపోయిన చిన్నసైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏళ్లుగా నడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు.



సాగుచేద్దామా.. సేంద్రియ పత్తి!

ఆదిలాబాద్ జిల్లా నుంచి మహమ్మద్ అక్బర్ ఖాన్:

ఆర్గానిక్ పత్తికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దిగుబడి పెరిగేందుకు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. రోగాలను తట్టుకొనే విత్తనాలు తయారు చేస్తున్నారు. వాటికి కావాల్సిన పురుగుల మందులు సైతం కంపెనీలు తయారు చేస్తున్నాయి. దానికి తోడు రసాయన ఎరువులు విరివిగా వాడుతున్నారు. అయినా సరైన దిగుబడి రావడం లేదు. భూమిలో సారంలేక, కొత్త వంగడాలతో పురుగులు ఆశించి పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇక వాతావరణం అనుకూలించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ చేతన ఆర్గానిక్ ఎన్‌జీఓ ద్వారా ఆర్గానిక్ (సేంద్రియ పద్ధతి)లో సాగు చేయడంలో అధిక దిగుబడి సాధించడమే కాకుండా సాధారణ పంటల కంటే ఎక్కువ ధర పలుకుతోంది. విదేశాల నుంచి వచ్చి పంటలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికే 200 గ్రామాల రైతులు సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ పరిధి సిర్పూర్(యు), ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్ మండలాల్లో సుమారు 200 గ్రామాల రైతులు 230 సంఘాలుగా ఏర్పడి ఐదు వేల ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 20 వేల క్వింటాళ్ల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసే పత్తితో పోల్చితే ఆర్గానిక్ పద్ధతిలో వచ్చిన దిగుబడికి మంచి ధర లభిస్తోంది. క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు అధికంగా వస్తోంది. ఈ పద్ధతిని 2009 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు.

ఇదీ ఆర్గానిక్ విధానం..

ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసే రైతులు భూమిలో రసాయనిక ఎరువులకు బదులు పశువుల పేడను వాడతారు. పురుగుల మందులు కాకుండా వేప కషాయం, ఆవు మూత్రం, ఆవుపేడ, వేపనూనె, మిరపకాయ- వెల్లుల్లితో చేసిన మిశ్రమం పంటలకు ఉపయోగిస్తున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

విదేశాలకు ఎగుమతి

గిరిజనులు పండించిన ఆర్గానిక్ పత్తిని విక్రయించడానికి మార్కెట్‌కు తీసుకుపోనక్కర్లేదు. ఈ పత్తి విదేశాలకు ఎగుమతి అవుతోంది. జర్మనీకి చెందిన డెబెల్లా అనే సంస్థ ఈ పత్తిని కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి బ్రెజిల్, ఇంగ్లాండ్, స్వీడన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆయా దేశాల ప్రతినిధులు బెంగళూరులోని చేతన ఆర్గానిక్ సంస్థ కార్యాలయంలో సంప్రదించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ కంపెనీ అయిన డెబెల్లా.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కంపెనీ 2009లో ఏజెన్సీలోని సుమారు 50 గ్రామాలను దత్తత తీసుకుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు జీవనోపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగానే నార్నూర్ మండలం మహాగామ్ గ్రామంలో 50 మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు విద్యార్థులు కూర్చోవడానికి 350 బెంచీలు, సైకిళ్లను పంపిణీ చేసింది.

పర్యటించిన స్వీడన్ దేశస్తులు



స్వీడన్ దేశానికి చెందిన క్లాత్ బ్రాండ్ కంపెనీ నిర్వాహకులు అలెగ్జాండర్, లార్స్‌గున్నార్ గత డిసెంబర్ 13, 14 తేదీల్లో ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు సాగుచేస్తున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతు సంఘాలతో సమావేశమై వారి జీవన విధానం, పంటలు పండించే తీరు, సంస్థ ద్వారా అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం, రాగాపూర్, నార్నూర్ మండలంలోని పిప్రి, మహాగాం గ్రామాలను సందర్శించి తమ సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.



రాజకీయాల్లో అలుపెరుగని జీవన్..

- నిత్యం ప్రజల మధ్యనే...
- 6సార్లు ఎమ్మెల్యేగా గెలుపు
- మంత్రిగా, సీఎల్పీ ఉపనేతగా బాధ్యత..


తాటిపర్తి జీవన్‌రెడ్డి

జగిత్యాలరూరల్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజకీయాల్లో అలుపెరుగని ప్రజానాయకుడు, సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే తాటిపర్తి జీవన్‌రెడ్డి శుక్రవారం 67వ సంవత్సరంలోకి అడుగుపెట్టనున్నారు. 1951 జనవరి 5న పెగడపల్లి మండలం బతికెపల్లి గ్రామానికి చెందిన తాటిపర్తి రాంచందర్‌రెడ్డి–చంద్రవ్వకు మొదటి సంతానం జీవన్‌రెడ్డి. జీవన్‌రెడ్డి భార్య అహల్యాదేవి. వీరికి ముగ్గురు సంతానం. పెద్ద కుమారుడు రాంచంద్రారెడ్డి, బాలకృష్ణారెడ్డి, చంద్రకృష్ణారెడ్డి. మొదట న్యాయవాది వృత్తిలో కొనసాగుతూనే 1977 రాజకీయాల్లోకి వచ్చి 1980లో మల్యాల సమితి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1983లో తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 1985లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచారు. 1994లో ఓటమిపాలైనా 1996 ఉపఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందారు. 1999, 2004లో ఎమ్మెల్యేగా ఎన్నికై వైఎస్.రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో రెండుసార్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా పనిచేశారు. ప్రస్తుత ముఖ్యమ కేసీఆర్‌పై కరీంనగర్ పార్లమెంట్ ఎన్నిక రెండుసార్లు పోటీచేశారు. రెండోసారి స్వ మెజారిటీతో ఓటమిపాలయ్యారు. 2014 ఎన్నికల్లో కూడ టీఆర్ఎస్ హవా కొనసా జీవన్‌రెడ్డి తనకున్న ప్రజాబలంతో ఉమ్మ జిల్లాలో ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. నియోజకవర్గ అభివృద్ధి భాగంగా జేఎన్‌టీయూ కళాశాల, పాలా వ్యవసాయ కళాశాల, కమ్మునూర్–కలవ వంతెన, బోర్నపల్లి వంతెన, మహిళా డిగ్రీ శాలతోపాటు నియోజకవర్గంలో ఎక్కడ విధంగా సబ్‌స్టేషన్ల నిర్మాణం, రోడ్ల నిర్మా ణంతో పాటు, తాగునీటి ప్రాజెక్టల నిర్మా చేసి ప్రజల మన్ననలు పొందారు. ప్రస్తు సీఎల్పీ ఉపనేతగా ప్రజల పక్షాన ప్రభుత్వ పోరాడుతున్నారు. జగిత్యాల జిల్లా కేంద్ర కావడంతో ప్రభుత్వ ఆస్పత్రి 250 పడక



సూపర్ స్పెషాలిటీగా మార్చి నెఫ్రాలజి, కార్డియాలజీ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిళ్లు పెంచుతున్నారు. జగిత్యాల ప్రధాన ఆస్పత్రికి స్థల సేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జగిత్యాలలో మెడికల్ కళాశాల కోసం సైతం ప్రతిపాదనలు సిద్ధంచేశారు. తన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలచేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజలే తన వారధులుగా పనిచేస్తుంటారు.


నాటి కుర్చే... నేటికీ..

తన తండ్రి తాటిపర్తి రాంచందర్‌రెడ్డి న్యాయవాదిగా వత్తిలో ఉన్నప్పుడు చేయించిన కట్టె కుర్చీలోనే నేటికీ కూర్చుంటున్నారు. హోదా మారినా తన తండ్రిగారు చేయించిన కట్టె కుర్చీకే కలర్లు వేయిస్తూ నేటికీ అందులోనే కూర్చుని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నారు.















కళల పండుగొచ్చింది..

- ఆగమేఘాలపై ఆహ్వానపత్రికలు
- పట్టణ ప్రముఖులకు బట్వాడా
- రేపట్నుంచి త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు
- అలరించనున్న 59 కార్యక్రమాలు

వేములవాడ: వేములవాడ రాజన్న సన్నిధిలో ఐదు రోజులపాటు కన్నుల పండువగా జరుపుకునే జగద్గురు శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలను ఈనెల 6 నుంచి ప్రారంభించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈసారి ఆలయ అధికారులు, సాంస్కృతికశాఖ సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమాల ఆహ్వానపత్రిక ఆఘమేఘాలపై ముద్రించి గురువారం పట్టణంలోని ప్రముఖులకు బట్వాడా చేశారు. రూ. 10 లక్షలతో నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి ఓపెన్‌స్లాబ్‌లో భారీ వేదికను రూపొందిస్తున్నా రు. వీఐపీలను, కళాకారులను, కళాభిమానులను, పు రప్రముఖులను ఆహ్వానించేందుకు రెడ్ కార్పెట్, అం దమైన వేదిక, మిరుమిట్లు గొలిపే లైటింగ్, సౌండ్‌సిస్టమ్, వీఐపీలు కూర్చుండేందుకు సోఫాలు, కళాభి మానులు కూర్చుండేందుకు కుర్చీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో దూస రాజేశ్వర్ తెలిపారు. మొత్తంగా 59 కార్యక్రమాలను ఇందులో రూపొందించారు. 400 వం దలకు పైగా కళాకారులు తమ కళలను ప్రదర్శించున్నారు.


ఆహ్వాన పత్రికతో ఈవో, ఆలయ అర్చకులు

ప్రారంభ కార్యక్రమాలు

శనివారం ఉదయం 5.45 గంటలకు స్వస్తి పుణ్యాహవచనము, 7.25కు నగర సంకీర్తన, 9.30కు జ్యోతి ప్రజ్వలన, 10.05కు సంగీత కార్యక్రమం, చౌటి లక్ష్మణమూర్తి గారిచే త్యాగరాజస్వామి వారి జీవిత విశేషాలు, 10.30కు గీత, కే. నరహరి, బి. రేవతి, లత, పద్మలత, అనుపమ బృందంచే పంచరత్న గానం, మధ్యాహ్నం 2.30కు సంగీత కళ హైదరాబాద్ కళాకారులచే, సాయంత్రం 4గంటలకు పవన్‌కుమార్‌చే భక్తి సంగీత విభావరి, 5గంటలకు డి.వర్ధని ఆల్‌ఇండియా రేడియో గారిచే శాస్త్రీయ సంగీతం, 6.30కు జ్ఞాన సరస్వతీ ప్రభుత్వ సంగీత కళాశాల నిజామాబాద్ గారిచే భక్తిసంగీతం, రాత్రి 7.30కు రమణిసిద్ధి బృందంచే కూచిపూడి నృత్యప్రదర్శన, 8.30కు మద్దాలి ఉషాగాయత్రి బృందంచే కూచిపూడి నృత్యప్రదర్శన, 9.30కు త్యాగరాజ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హైదరాబాద్ గారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన. 10.30కు గంటలకు సుమిత్ర యూత్ అసోసియేషన్ మదిర గారిచే పాదుక పట్టాభిషేకం పౌరాణిక నాటక ప్రదర్శనలు ఉంటాయని ఉత్సవాల ఇన్‌చార్జీ రామయ్యశర్మ తెలిపారు.

అతిథులు వీరే..

ఆరాధనోత్సవాల ప్రారంభం, ముగింపు ఉత్సవాలకు కే. స్వామిగౌడ్ శాసనమండలి చైర్మన్, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్, ఐటీ మంత్రి కేటీఆర్, ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, తెలంగాణ సాంస్కృతికశాఖ చైర్మన్ రసమయి బాలకిషన్, ప్రభుత్వ సలహాదారులు కే.వీ. రమణాచారి, జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎంపీలు వినోద్ కుమార్, బాల్కసుమన్, కవిత, ఎమ్మెల్సీలు సం తోష్ కుమార్, భానుప్రసాద్, నారదాసు లక్ష్మణ్, పి. సు ధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రమేశ్‌బాబు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శివశంకర్, జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, ఎస్పీ విశ్వజీత్ కంపాటి, రాష్ట్ర సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండు రంగ, డీఎస్పీ అ వధాని చంద్రశేఖర్, నగర పంచాయతీ చైర్‌పర్సన్ నా మాల ఉమ, వైస్‌చైర్మన్ ప్ర తాపరామకృష్ణ ప్రముఖు లు హాజరవుతారని తెలిపారు.


ఆహ్వానపత్రిక ఇదే

ఉత్సవాల్లో లోటుపాట్లు ఉండొద్దు

రాజన్న ఆలయంలో శనివారం నుంచి ప్రా రంభమయ్యే త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాల్లో ఎ లాంటి లోటుపాట్లు ఉండొద్దని, అధికార యంత్రా ంగం అప్రమత్తంగా ఉండాలని ఆలయ ఈవో దూస రాజేశ్వర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి తన ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. లైటింగ్, సౌండ్ సిస్టమ్, కళాకారులకు ఏర్పాట్లు సక్రమంగా ఉండాలన్నారు. ఈఈ రా జయ్య, ఏఈవో దేవేందర్, పర్యవేక్షకులు శంకర్, శ్రీరాములు, ఉత్సవాల ఇన్‌చార్జి రామయ్యశర్మ, సిబ్బంది రంగారావు, మూర్తి, గోలి శ్రీనివాస్ ఉన్నారు.

విద్యార్థులకు మందులు పంపిణీ


మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

అల్గునూర్(మానకొండూర్): తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు రక్తహీనతతో బాధపడుతుండడంతో వారికి గురువారం ఉచితంగా సిరప్‌లు, మందులు పంపిణీ చేసినట్లు బీ.ఎన్ రావు ఫౌండేషన్ చైర్మన్, డాక్టర్ బీఎన్. రావు తెలిపారు. హెచ్‌ఎం కొమురయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బీఎన్. రావు మాట్లాడుతూ.. 20 రోజుల క్రితం పాఠశాలలోని విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించామని వారిలో 26 మంది రక్తహీనతతో బాధపడుతున్నట్లు నిర్ధారించి మందులు పంపిణీ చేశామని తెలిపారు. గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్‌రావు, వైద్యులు వెంకట్‌రెడ్డి, అలుమాస్, అమిత్, ఎస్‌ఎంసీచైర్మన్ మాచర్ల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలకు స్పందన


పరుగెడుతున్న క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్: కరీంనగర్ జిల్లా అథ్లెటిక్ సంఘం ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల సబ్ జూనియర్ అథ్లెటిక్ పోటీలకు స్పందన వచ్చింది. ఈ పోటీలకు రెండు జిల్లాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు హాజరయ్యారు. రన్స్, జంప్స్, త్రోస్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఇందులో 25 మంది ప్రతిభ చూపారు. వీరిని ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరుగనున్న 4వ తెలంగాణ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా అథ్లెటిక్ సంఘం అధ్యక్షకార్యదర్శులు తిరుపతి రావు, నందెల్లి మహిపాల్ తెలిపారు.

న్యాయవాదుల సంక్షేమానికి కృషి

- ఫెడరేషన్ రాష్ట్రఅధ్యక్షుడు మోహన్‌రెడ్డి

కరీంనగర్‌లీగల్: తెలంగాణరాష్ట్ర న్యాయవాదుల 2018 సంవత్సరం క్యాలెండర్‌ను కరీంనగర్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాదుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హరిమోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అనంతరెడ్డి గురువారం ఆవిష్కరించారు. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులు నష్టపోయారన్నారు. తామంతా ఏకమై సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. 41 సీఆర్‌పీసీ చట్ట సవరణను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సరైన ఉత్తర్వులు పోలీస్‌శాఖకు పంపించి న్యాయవాదులకు అనుగుణంగా మార్పులు చేయించాల్సిన అవసరం ఉందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, ప్రధాన కార్యదర్శి రఘునందన్‌రావు, ఉపాధ్యక్షుడు పీవీ. రాజ్‌కుమార్, న్యాయవాదులు జగ్గారావు, ఆవునూరి అశోక్‌కుమార్, సంజీవరెడ్డి, కె.శ్రీనివాస్, గోపాల్‌రావు, స్వరాజ్యలక్ష్మి ఉన్నారు.

మెట్‌పల్లిలో కేంద్రబృందం పర్యటన

'స్వచ్ఛ సర్వేక్షణ్'పై పరిశీలన

మెట్‌పల్లి: కేంద్ర గృహ, పట్టణాభివృద్ధిశాఖకు చెందిన ఇద్దరు సభ్యుల బృందం మెట్‌పల్లి పట్టణంలో గురువారం పర్యటించింది. పారిశుధ్యం విషయంలో స్థానికంగా తీసుకుంటున్న చర్యల గురించి తెలుసుకోవడానికి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా బృందానికి చెందిన సీనియర్ అస్సెసర్ కార్తీక్, సర్వేయర్ కిరణ్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. స్వచ్ఛభారత్ కింద నిర్మించిన వ్యక్తిగత, పబ్లిక్ మరుగుదొడ్లు, తడి, పొడి చెత్తల సేకరణ, చెత్తబుట్టల వినియోగం, పారిశుధ్యం కోసం వెచ్చించిన నిధులు తదితర వివరాలను కమిషనర్ అయాజ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ వివరాలను యాప్ ద్వారా ఢిల్లీలో ఉన్న స్వచ్ఛభారత్ మిషన్‌టీంకు పంపారు. వారు ఇచ్చే సూచనల మేరకు శుక్రవారం పట్టణంలో పలు చోట్ల ప్రజాభిప్రాయం సేకరించనున్నారు.


వివరాలు తెలుసుకుంటున్న సభ్యులు

శ్రీ చైతన్యలో క్యాంపస్ డ్రైవ్

అల్గునూర్: తిమ్మాపూర్‌లోని శ్రీ చైతన్య కళాశాలలో కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఎఫ్రానిక్స్ వారి చే క్యాంపస్ ప్లేస్‌మెంట్ నిర్వహించారు. బీ.టెక్, సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ చివరి సంవత్సరం చదువుతున్న 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించారు. ఎంపికైన వారికి టెక్నికల్, పర్సనల ఇంటర్వ్యూ ఉంటాయని అందులో ఎంపికైన వారికి సంవత్సరానికి 2.5 నుంచి. 4.0 లక్షల వేతనం ఉంటుందని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. ప్రిన్సిపాల్స్ వెంకటేశ్వర్లు, ప్రసాద్‌రాజ్ ఉన్నారు.


ఆన్‌లైన్‌లో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

నృసింహుని సన్నిధిలో ప్రముఖులు


దర్మపురిలో ఇంటలిజెన్స్ డీఎస్పీకి స్వామివారి శేషవస్త్రం

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆయలంలో ప్రముఖులు పూజలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఇంటలిజెన్స్ డీఎస్పీ చంద్రమోహన్, ముల్కనూర్ బ్యాంక్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి దంపతులు వేర్వేరుగా గురువారం స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందించారు.

నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి





ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్డ్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!



వెండితెర



హలో:
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
ఎంసీప: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప:నటరాజ్ (జగిత్యాల – 221263) 11.00, 2.00, 6.00, 9.00 .

సమాచారం

నేడు, రేపు కరెంటు కోతలు

రాయికల్: మండల కేంద్రంలోని శివాజీనగర్, మార్కండేయనగర్, అయ్యప్పదేవాలయం, గాంధీచౌరస్తా,హనుమాన్, సివిల్ హాస్పిటల్ కాలనీలో శుక్ర, శని వారాల్లో ఉదయం 9 గంటల గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్ గురువారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సమావేశాలు..
మేడిపెల్లి మండలంలోని పోరుమల్లలో ప్రతిభ, కొండాపూర్‌లో నవత గ్రామైఖ్య సంఘాల సమావేశం నేడు ఉంటుందని ఆయా గ్రామాల వీవోఏలు తెలిపారు.

వైద్యసేవలు..
మేడిపెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు.

నియామకం

నాయీ బ్రాహ్మణ యువసేన రాష్ట్ర కార్యదర్శిగా పవన్

జగిత్యాల: తెలంగాణ నాయిబ్రాహ్మణ యువసేన రాష్ట్ర కార్యదర్శిగా పవన్‌కుమార్‌ను నియమిస్తూ అధ్యక్షుడు పగడాల మహేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్, రాచర్ల విజయ్, సతీశ్ అభినందనలు తెలిపారు.



ఒకే ఒక్కరు

జగిత్యాల పట్టణంలోని ఖిలాగడ్డలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గురువారం అందులో ఒకే ఒక ఏఎన్ఎం ఉన్నారు. ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఒకవైపు ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ ఆదేశిస్తున్నా..మరో వైపు వైద్య సిబ్బంది మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఉదయం 11.30 గంటలు దాటినా పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఒక్కరు కూడా లేకపోవడం విశేషం. -ఫొటోగ్రాఫర్ జగిత్యాల

వాడీవేడిగా సర్వసభ్య సమావేశం

రాయికల్: మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం రసాబాసాగ మారింది. గురువారం ఎంపీపీ పడాల పూర్ణిమ అధ్యక్షతన జరిగిన సమావేశం అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. సర్పంచులు తంగెళ్ల రమేశ్,రాజిరెడ్డి మాట్లాడుతూ ఎస్సారెస్పీ నీటితో చెరువులు నింపితే రైతులకు ఉపయోగంగా ఉంటుందని సూచించగా కేవలం ఆరుతడి పంటల కోసమే నీటిని విడుదల చేశారని అధికారులు వివరించినప్పటికీ ఈ విషయంపై అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీలు జోక్యం చేసుకోవడంతో తీవ్ర వాగ్వివాదం జరిగింది. దీంతో రాయికల్ సర్పంచ్ రాజిరెడ్డి సమావేశం బహిష్కరించారు. విద్యుత్ స్తంభాల విషయంలో ట్రాన్స్‌కో అధికారులు లంచాలతో వేధిస్తున్నారని ఎంపీటీసీ ఉడుత రవీందర్, వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం కావడం లేదని సభ్యులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయికల్‌లో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు మంజూరు చేయాలని వైఎస్ ఎంపీపీ ఆడెపు లక్ష్మీనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోపి మాధవి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉదయశ్రీ, ఎంపీడీవో శివాజీ, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో ఎంపీపీ, జెడ్పీటీసీ వాగ్వాదం

ఎంపీపీ, జెడ్పీటీసీల మధ్య వాగ్వివాదం

సమావేశంలో ప్రతి అంశంలో అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య గొడవతో పాటు ఎంపీపీ పడాల పూర్ణిమ, జెడ్పీటీసీ గోపి మాదవిల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. పదే పదే వీరి గొడవ పడడంతో అధికారులు ప్రేక్షక పాత్ర వహించాల్సి వచ్చింది.

ఎమ్మార్పీఎస్ రాస్తారోకో

జగిత్యాల టౌన్: మందకృష్ణ మాదిగను అక్రమంగా అరెస్ట్ చేశారని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు జగిత్యాల–నిజామాబాద్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై శాంతియుతంగా అఖిలపక్ష కమిటిని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తున్న మందకృష్ణ మాదిగను ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ ఇన్‌చార్జి దుమాల రాజ్‌కుమార్, నాయకులు బండ శంకర్, కత్తిపల్లి దుర్గయ్య,చంద్రయ్య, గంగారాం పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల ధర్నా

రాయికల్: మందకృష్ణ మాదిగ అరెస్ట్‌కు నిరసనగా గురువారం స్థానిక శివాజీ విగ్రహం ఆవరణలో ఎమ్మార్పీ రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. వెంటనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు. నాయకులు తలారి రాజేశ్, నర్సయ్య, సాయి, తిరుపతి, రాజన్న, నారాయణ, రాజం పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

‘24 గంటల విద్యుత్‌పై కాంగ్రెస్ రాద్ధాంతం’

సారంగాపూర్: వ్యవసాయ రంగానికి ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంపై కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక అనవసర రాద్ధాంతం చేస్తోందని టీఆర్ఎస్ పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని పోతారం శివారు గ్రామం గణేష్‌పల్లి, గనెగుట్ట ఎస్టీ కాలనీల్లో మిషన్ భగీరథ కింద నిర్మిస్తున్న 20 వేల లీటర్ల సామర్థ్యంగల రెండు ట్యాంక్ నిర్మాణ పనుల భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రొల్లవాగు ప్రాజెక్టు ఆధునీకరణలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.7.50 లక్షలు పరిహారం అందించడానికి నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొల్ముల శారద, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రాల రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ భైరి మల్లేశం, ఎంపిటిసి మల్యాల సత్తెమ్మ సింగిల్‌విండో చైర్మన్ సాగి సత్యంరావు, మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ పాల్గొన్నారు.

అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల: అంధులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ రాజేశం అన్నారు. గురువారం ఆయన ఐఎంఏ భవనంలో లూయిస్ బ్రెయిలీ జన్మదినం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధులకు కళ్లు లేకున్నా ఎన్నో అవకాశాలున్నాయని, వారు ఎన్ని రంగాల్లోనో రాణిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సుగంధిని పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం తహసీల్దార్‌కు వినతి

మేడిపెల్లి: మండలంలోని దేశాయిపేటకు చెందిన అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. 804 సర్వేనెంబర్‌లో ప్రభుత్వభూమి ఉందని, అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు తహసీల్దార్‌కు సూచించారని తెలిపారు. అర్హులైన దళితులకు మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మొనుగూరి హన్మంతు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళల సహకారంతో నిర్మాణాలు పూర్తి

మేడిపెల్లి: మహిళ సంఘాల సభ్యుల కృషితోనే ఇంకుడు గుంతల నిర్మాణాలు పూర్తి చేయవచ్చని ఎంపీడీవో హరికిషన్ అన్నారు. గురువారం ఐకేపీ కార్యాలయంలో జరిగిన వీవోఏల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.మండలంలోని అన్ని గ్రామాలలో వందశాతం ఇంకుడుగుంతలు, గెదేలు, గొర్రెల షెడ్లు పూర్తి చేయాలని సూచించారు. ఏపీఎం అశోక్, ఏపీవో గంగలక్ష్మణ్, సీసీలు రత్నాకర్, శ్రీనివాస్, రమేశ్, సువర్ణ, శేఖర్, వీవోఏలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు ప్రారంభం

సాక్షి స్పందన..

జగిత్యాల రూరల్: జగిత్యాల మండల పరిషత్ కార్యాలయం నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరు కాగా 9 నెలల క్రితం నిజామాబాద్ ఎంపీ కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి శంకుస్థాపన చేయగా ఇప్పటివరకూ పనులు ప్రారంభం కాలేదు. సాక్షిలో డిసెంబర్ 21న ‘నిధులున్నా... పనులేవి..?’ అనే శీర్షికన కథనం ప్రచురితం కావడంతో స్పందించిన అధికారులు కొత్తగా టెండర్ పొందిన కాంట్రాక్టర్ రెండు రోజులుగా పాత భవనం కూల్చివేత పనులు ప్రారంభించారు.

గ్రామైక్య సంఘాలతో సర్వే

సారంగాపూర్: గ్రామైక్య సంఘాల ద్వారా ప్రతి ఇంటికీ విద్యుత్ సదుపాయం ఉందా లేదా అన్న విషయంపై సర్వే నిర్వహించనున్నట్లు ఐకేపీ ఏపీఎం గంగాధర్ తెలిపారు. గురువారం జాగృతి గ్రామైక్య సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సహాజ్ హర్ ఘర్ బిజ్లి యోజన కార్యక్రమం కింద ప్రతి ఇంటికి సర్వే నిర్వహిస్తారని పేర్కొన్నారు. గ్రామైక్య సంఘాల వివోలు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణం ప్రారంభం

మేడిపెల్లి: మండలంలోని దమ్మన్నపేటలో గురువారం అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను మహి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఓం సాయి టౌన్‌షిప్ నిర్వాహకుడు నల్ల మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో ఎస్సీ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనుండగా విగ్రహాన్ని మహిపాల్‌రెడ్డి ఇచ్చుటకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఏనుగు రమేశ్‌రెడి, దొనిపాల శంకర్, పెద్దసాయాబు, రాజం, లింగయ్య, గణేష్, నారాయణ, నర్సయ్య, మొలిగే ఊషాలు, ఆశాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1 : m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\left(\frac{\frac{x}{2}+x+1}{2}\right)=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$



⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\left(\frac{\frac{y+1}{2}+y-3}{2}\right)=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$$

⇒ p = 15 – 8 = 7 ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB = $\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}$ = underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$$

$$=\frac{1}{2}|0(0-2)+3(2-0)+0(0-0)|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is: $=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$$

$$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$$

$$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$$

∴Other end point of daimeter is (–2, –5)

‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్ఎస్,
పెర్కకొండారం. నల్లగొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్ 4) ఆర్థ్రోపొడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ 3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు 2) బద్దె పురుగులు 3) వానపాములు 4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్ 3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా 3) ఫంజి 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజి 2) మొనీరా 3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి 3) ఉపజాతి 4) కుటుంబం

8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్ 3) జాన్‌రే 4) హుకర్

9. పరాశురుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం 2) పుష్ప లక్షణం 3) ఆవాసం 4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం 3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజి 3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) ఎనిమేలియా

14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ 3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట 2) మొలస్కా 3) అనెలిడ 4) ఆర్థ్రోపొడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట 3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి 3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758 3) 1859 4) 1885

21. పట్టుపరుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. ‘ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె 3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
3) విలియమ్ హార్వే
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం
2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్ 3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం 2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు 4) టైఫాయిడ్

27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్ 3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ 3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా
2) క్షయ బాక్టీరియా
3) అల్సర్ బాక్టీరియా
4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్‌సన్, మేయర్
2) ఫ్లోరి, చైన్ 3) హార్వే, ఫలాడే
4) మాల్పిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
2) శరీర ధర్మ శాస్త్రం
3) అణుజీవ శాస్త్రం
4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి 3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి 3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
c) ఎల్లాప్రగడ సుబ్బారావు
d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
iii) పోలియో వ్యాక్సిన్
iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్ 3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
1) నెమేమియా గ్రూ
2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రొనాల్డ్ రాస్
b) వాట్సన్, క్రిక్
c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968
iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్
b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
d) రుడాల్ఫ్ విర్చోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్ 3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు
2) ఎముకలు 3) పాదముద్రలు
4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి
2) టి.ఎస్. వెంకట్రామన్
3) బీర్బల్ సహానీ
4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్చోవ్
2) థియొడర్ ష్వాన్
3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) ప్లాంటె 4) ఫంజి

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా
2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా
4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్
2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. ‘మున్‌జెల్లి’ ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫొర 3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3

మత్స్యకారుల ఉపాధికి ఊతం..

- చెరువులు, కుంటలు పరిశీలిస్తున్న ప్రత్యేక బృందాలు
- చేపల మార్కెట్ల అభివృద్ధికి జిల్లాకు 27.37 కోట్లు మంజూరు


చేపలు పెంచుతున్న కొంపల్లె చెరువు

మల్యాల(చొప్పదండి): మత్స్యకారులకు మరింత ఉపాధి కల్పించేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. చేపల విక్రయానికి చేపల మార్కెట్లతోపాటు, హోల్‌సేల్ విక్రయ కేంద్రం ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చేపల మార్కెట్ల అభివృద్ధి కోసం జిల్లాకు ప్రభుత్వం రూ. 27.37కోట్లు కేటాయించింది. జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మల్యాల మండలాల్లో మాత్రమే చేపల మార్కెట్లుగా ఉండగా, మండలానికో చేపల మార్కెట్ నిర్మించేందుకు సన్నాహాలు ప్రారంభించారు. ఒక్కో చేపల మార్కెట్ నిర్మాణానికి రూ.10లక్షల చొప్పున, హోల్‌సేల్ చేపల మార్కెట్ నిర్మాణం కోసం రూ. 2కోట్లు కేటాయించారు. జిల్లాలోని చెరువులు, కుంటలను ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పక్కా లెక్కలు రూపొందించి, మత్స్యకారులకు ఉపాధి చూపేందుకు చర్యలు చేపట్టారు.

ప్రత్యేక బృందాలతో చెరువుల పరిశీలన

గ్రామాల్లోని చెరువులు, కుంటల లెక్కలు గ్రామ పంచాయతీ, రెవెన్యూ రికార్డులకు పొంతన లేకపోవడంతో స్వయంగా మత్స్యశాఖ అధికారులే గ్రామస్థాయిలో పరిశీలించేందుకు జిల్లావ్యాప్తంగా నాలుగు బృందాలు ఏర్పాటు ఏర్పాటు చేశారు. గ్రామాల్లోని సర్పంచులు, కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారుల సహకారంతో క్షేత్రస్థాయిలో చెరువులు గుర్తిస్తున్నారు.

మత్స్యకారులకు ఉపాధి

జగిత్యాల జిల్లాకు ఇంటిగ్రేటెడ్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ పథకం కింద రూ. 27.37 నిధులు కేటాయించారు. హోల్‌సేల్ చేపల మార్కెట్ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నాం. హోల్‌సేల్ చేపల మార్కెట్‌తో మరింత మందికి ఉపాధి లభిస్తుంది. ఆయా గ్రామ పంచాయతీలు స్థలం కేటాయిస్తే చేపల మార్కెట్లు నిర్మిస్తాం.



– రాణాప్రతాప్, జిల్లా మత్స్యశాఖ అధికారి

మహిళా సొసైటీలపై వివక్ష

చెరువుల్లో చేపలు పట్టిన అనంతరం మిగిలిన చేపలను ఆయా గ్రామాల్లోని మహిళా సొసైటీ సభ్యులు గంపల్లో తీసుకెళ్లి, విక్రయిస్తూ ఉపాధి పొందేవారు. జిల్లాలో మత్స్యశాఖ మహిళా సొసైటీలు 24 ఉన్నాయి. సొసైటీల్లోని సభ్యులు ఒక్కొక్కరు రూ. 50చొప్పున ఆరునెలల పాటు బ్యాంకులో డిపాజిట్ చేస్తే ఒక్కొక్కరికి రివాల్వింగ్ ఫండ్ రూ. 25000 విడుదల చేసేవారు. రెండేళ్లుగా విడుదల చేయకపోవడంతో మహిళా సొసైటీలపై నీలినీడలు కమ్ముకున్నాయి.

కానరాని నైపుణ్య పరీక్ష

చేపలు పట్టడంపైనే జీవనం సాగించే వారెవరైనా సొసైటీ ఏర్పాటు చేసుకోవచ్చని, సభ్యత్వం తీసుకోవచ్చని ప్రభుత్వ జీవో లు 79, 98 నిర్దేశిస్తున్నాయి. వల వేయడం, వల అల్లడం, తెప్పపై చేపలు పట్టడం, ఈత కొట్టడం తదితర నైపుణ్యాలు ఉన్నవారికే సభ్యత్వం ఇవ్వాలని నిబంధనలున్నాయి. నూతనంగా సొసైటీలో సభ్యత్వం తీసుకునేవారికి నైపుణ్య పరీక్ష నిర్వహించాల్సి ఉండగా, రెండేళ్లుగా నైపుణ్య పరీక్షలు నిర్వహించడం లేదు. దీంతో సభ్యత్వం తీసుకునేవారు నైపుణ్య పరీక్షల కోసం ఎదురుచూస్తున్నారు.

65 లక్షల చేపల పిల్లల పెంపకం..

జిల్లాలోని 158 పురుషుల మత్స్యకారుల సొసైటీల్లో 7,362మంది సభ్యులుండగా ఈ ఏడాది 258 చెరువుల్లో రవ్, కట్ల, మృగ, బంగారు తీగ రకం చేప పిల్లలు 65,91,000 వేలు పంపిణీ చేశారు. జిల్లాలో 449 చెరువులుండగా, వీటిలో 92లక్షల చేపల పిల్లలు పంపిణీ చేయాలని లక్ష్యం నిర్దేశించగా, 191 చెరువుల్లో చేప పిల్లల పెంపకానికి అవసరమైన నీరు అందుబాటులో లేదు.

లక్ష్యం మేరకు రుణాలందించాలి

- జిల్లా కలెక్టర్ శరత్



మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

జగిత్యాల: బ్యాంకర్లు వారికి నిర్దేశించిన లక్ష్యం మేరకు రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ శరత్ అన్నారు. జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఖరీఫ్ పంట రుణాలు స్వయం సహాయక బృందాల బ్యాంక్ లింకేజీ, పీఎంఎఫ్‌బీవై సంక్షేమ శాఖలు సబ్సిడీ రుణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖరీఫ్‌లో 79, 993 మంది రైతులకు 460.82 కోట్ల పంట రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. 59 శాతం మాత్రమే పంపిణీ జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద 21, 460 మంది రైతులకు 2332 హెక్టార్లకు గాను 2.99 కోట్ల చోలా ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి చేసినట్లు తెలిపారు. జగిత్యాల వ్యవసాయాధారిత జిల్లా అని, 43800 హెక్టర్ల వ్యవసాయ భూమికి గాను 23340 హెక్టర్లకు ఇన్సూరెన్స్ చేసినట్లు తెలిపారు. రబీలో నెలాఖరు వరకు 523 కోట్ల లక్ష్యానికిగాను 123.56 కోట్లు పంపిణీ చేసినట్లు, ఇది 24 శాతం మాత్రమే చేపట్టినట్లు వెల్లడించారు. బ్యాంకర్లు వ్యక్తిగత శ్రద్ధతో లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. 72 మామిడి రైతుల నుంచి 4,05,933 బీమా మొత్తం పంపిణీ చేసినట్లు వివరించారు. స్వయం సహాయక బృందాలకు డిసెంబర్ వరకు 96.8 శాతం మేర బ్యాంక్ లింకేజీ రుణాలు అందించినట్లు తెలిపారు. ఈ త్రైమాసికంలో మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌కు 38.70 కోట్లు విద్యాపరంగా 2.88 కోట్లు, గృహ రుణాలకు 13.96 కోట్లు, వ్యవసాయ టర్మ్ రుణాల కింద 52.54 కోట్లు అందజేసినట్లు వివరించారు. జిల్లాలో 88 శాతం బ్యాంక్ ఖాతాలు ఆధార్‌తో, 79 శాతం మొబైల్ నంబర్లతో అనుసంధానం చేసినట్లు తెలిపారు. వ్యవసాయాధికారులు బ్యాంకుల వారీగా, బ్రాంచిల వారీగా నాన్ లోన్ల రైతులను గుర్తించి జాబితా అందజేయాలన్నారు. బ్యాంకులు తాజాగా మార్టిగేజ్ లేకుండా ఎంత రుణసదుపాయం కల్పిస్తారో తెలియజేయాలన్నారు. సేవా దృక్పథంతో రైతులకు సహాయం చేయాలన్నారు. పొటెన్షియల్ లింక్‌డ్ క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరించారు. జేసీ రాజేశం, ఆంధ్రాబ్యాంక్ డీజీఎం కె.వి.నాంచారయ్య, ఆర్‌బీఐ ఏజీఎం బాలసుబ్రమణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల్లో లక్ష్యం సాధించాలి

ఉపాధిహామీ పనుల్లో నిర్దేశిత లక్ష్యం మేరకు ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉపాధిహామీ కింద చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. గుడ్ గవర్నెన్స్ పారామీటర్ల కింద రిజిస్టర్ అప్‌డేషన్ ఆధార్ సీడింగ్, జాబ్‌కార్డుల ఆపరేషన్ వందశాతం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో లేబర్ రిపోర్టింగ్ పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. 1650 ఫాం పండ్స్ నిర్మాణం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 168 పూర్తయినట్లు, 607 వివిధ దశల్లో ఉన్నట్లు, వర్మినాడెపు కంపోస్ట్ పిట్ల లక్ష్యం1650 కాగా 750 పూర్తయ్యాయని, 210 ప్రగతిలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో 41549 మంజూరు ఇవ్వగా 6449 పూర్తయినట్లు, 6523 ప్రగతిలో ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 347 డంపింగ్ యార్డులు మంజూరు చేయగా 128 పూర్తయ్యాయని, 149 ప్రగతిలో ఉన్నట్లు పేర్కొన్నారు. 34 పనులు ఇంకా ప్రారంభం కానున్నట్లు తెలిపారు. జిల్లాలో 218 కిచెన్ షెడ్లు మంజూరు ఇవ్వగా 6 పూర్తయ్యాయని 177 ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. పాఠశాల టాయిలెట్స్ నిర్మాణానికి 224 మంజూరు ఇవ్వగా 103 పనులు ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో 275 వైకుంఠధామాల నిర్మాణాలకు మంజూరు ఇవ్వగా 127 పనులు ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. 820 మేకల షెడ్ల నిర్మాణాలకు అంచనాలు చేసి 238 పనులకు మంజూరు ఇచ్చినట్లు తెలిపారు. 8 పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. అలాగే 460 పశువుల కొట్టాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి 84 మంజూరు చేశామని, 8 పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. త్వరలో పూర్తిస్థాయిలో చేపడతామన్నారు. గ్రామాలవారీగా, సంఘాలవారీగా సమావేశం ఏర్పాటు చేసి చేపట్టాల్సిన పనులు గుర్తించి పూర్తి చేస్తామన్నారు. జేసీ రాజేశం, ఇన్‌చార్జి డీఆర్డీవో ముషారఫ్ ఫారూఖీ, మెట్‌పల్లి సబ్ కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు.

అసిస్టెంట్ పీపీగా మహేందర్

జగిత్యాల జోన్: జగిత్యాల కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మెట్ట మహేందర్‌ను నియమిస్తూ గురువారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతాడు. బార్ అసోసియేషన్‌లో 25 ఏళ్లుగా సీనియర్ న్యాయవాదిగా పనిచేస్తున్న మహేందర్ సివిల్, క్రిమినల్ కేసులు వాదిస్తుంటాడు. అలాగే, జిల్లా వినియోగదారుల ఫోరం న్యాయవాదిగా పనిచేస్తున్నాడు. ఎంపిక పట్ల బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

దరఖాస్తుల స్వీకరణ

మేడిపెల్లి(వేములవాడ): గురుకుల కళాశాల్లో ఐఐటీ అకాడమీ బాలురు, బాలికల విభాగాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం 2018–19గాను దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి నరసింహాచారి తెలిపారు. మార్చి 2018లో పదో తరగతి పరీక్షలకు హాజరగు విద్యార్థులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 10 జూనియర్ కళాశాలల్లో నీట్, సీపీటీ, సీప, సీఎల్, ఐటీ విభాగాల్లో దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈనెల 7లోగ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.

బాలల సంరక్షణ కమిటీ

జగిత్యాల టౌన్: మారి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలల సమస్యలు పరిష్కరిస్తూ హక్కులను కాపాడేందుకు జిల్లాస్థాయి బాలల సంరక్షణ కమిటీని గురువారం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడిగా అల్లాల సరిత రమేశ్‌రావు, ఉపాధ్యక్షులుగా రుద్ర సుధాకర్, తాటిపర్తి తిరుపతి, కన్వీనర్లుగా ఊట్కూరి రజిత, కవిత, కో–కన్వీనర్లుగా లక్ష్మి, మధురిమ, గౌరవ అధ్యక్షులుగా శంకరయ్య, అంజయ్య, భూమన్న, కమిటీ సభ్యులుగా వనిత, లక్ష్మి, హరిప్రియ, తిరుమలదేవి, పుష్ప ను నియమించారు. జలేందర్, మధుకుమార్, రాజేశం, సుదర్శన్ పాల్గొన్నారు.

సత్యసాయి అభయహస్తం సభ్యుడి ఔదార్యం

- కమ్మరిపేటలో రెండు కుటుంబాలు దత్తత
- నిత్యావసరవస్తువులతో పాటు ఇతర సరుకులు అందజేత


సహాయం చేస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

మేడిపెల్లి(వేములవాడ): ప్రస్తుత సమాజంలో చాలా మంది తమ కుటుంబసభ్యులను కూడా పట్టించుకోవడమే భారంగా భావిస్తున్న రోజుల్లో ముక్కు ముఖం తెలియని ఓ రెండు కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకొచ్చాడు జగిత్యాలకు చెందిన సత్యసాయి అభయహస్తం సభ్యుడు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం చేసుకొంటూ తనకు తోచిన సాయాన్ని సత్యసాయి అభయహస్తం తరపున చేస్తుంటాడు. ఈయన పేరు కూడా చెప్పుకునేందుకు ఇష్టపడడం లేదు. తను నమ్మిన దైవం సత్యసాయి మాత్రమేనని ఆయన పేరుతోనే సేవ చేయడం ఆనందమని పేర్కొంటున్నాడు..మేడిపెల్లి మండలం కమ్మరిపేటకు చెందిన వన్నెల మానస, మేఘన, మల్లీశ్వరిలు అక్కాచెల్లెళ్లు. వీరి తల్లిదండ్రులు రవి, వర్ష అనారోగ్యంతో మృతి చెందారు. వృద్ధులైన తమ నానమ్మ, పెద్దనాన్నతో కలిసి కాలం వెళ్లదీస్తున్నారు. మానస టైలరింగ్ నేర్చుకుంటుండగా మేఘన, మల్లీశ్వరి దాతల సహాయంతో చదువుకుంటున్నారు. వీరికి పూట గడవడమే కష్టంగా ఉంది. ఇదిలా ఉండగా ఇదే గ్రామానికి చెందిన వన్నెల లిఖిత, సోనియా అక్కాచెల్లెళ్లు. వీరి తండ్రి ఆనందం మరణించగా తల్లి లత కూలీ పని చేస్తూ పిల్లలను పోషించుకుంటుంది. వీరి దీనస్థితిని గుర్తించిన సత్యసాయి అభయహస్తం సభ్యుడు రెండు కుటుంబాలను దత్తత తీసుకొని ఆదుకునేందుకు ముందుకు వచ్చాడు. తక్షణ సాయంగా రూ.35వేలతో నిత్యవసర సరకులు కొనుగోలు చేసి గురువారం సత్యసాయి అభయహస్తం సభ్యులతో అందజేశారు. రెండు కుటుంబాలకు ప్రతి నెల నిత్యవసర సరకుల తో పాటు పిల్లల చదువుకు రూ.10వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇలా రెండు కుటుంబాల్లో వెలుగులు నింపి దేవుడయ్యాడు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

డ్రంకెన్‌డ్రైవ్ కేసులో నలుగురికి జైలు

జగిత్యాల క్రైం: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డ సుద్దాల శ్యామ్, చింతల హరీశ్, జంబుక రవి, రాకేశ్‌లను గురువారం కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి మధు 15రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. నిందితులు జిల్లా కేంద్రంలో డిసెంబర్ 31న రాత్రి మద్యం తాగి వాహనాలు నడుపగా ట్రాఫిక్ ఎస్సై అంజయ్య అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.

సంకల్పం ఉంటే ఫలితాలు వస్తాయి

- ముషారఫ్ ఫారూఖీ జగిత్యాలకు ఎంతో సేవ చేశారు
- కలెక్టర్ శరత్



సబ్‌కలెక్టర్ ముషారఫ్ అలీని సన్మానిస్తున్న కలెక్టర్ శరత్, జేసీ రాజేశం, ఆర్డీవో నరేందర్



సబ్‌కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

జగిత్యాల: మంచి ఆలోచన, సంకల్పంతోనే ఫలితాలు వస్తాయని కలెక్టర్ శరత్ అన్నారు. ఇటీవల పదోన్నతిపై వెళ్తున్న మెట్‌పల్లి సబ్‌కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీకి రెవెన్యూ శాఖ ఆధర్యంలో ఆత్మీయ వీడ్కో లు సమావేశం గురువారం సుమంగళి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో ముషారఫ్ ఫారూఖీ పాత్ర ఎంతో అమూల్యమైందని పేర్కొన్నారు. జిల్లాలో మొదటిసారిగా ఏర్పాటు చేసిన జమీన్‌బందీ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారని చెప్పారు. 36గంటల్లో 820 మరుగుదొడ్లను నిర్మించామని గుర్తుచేశారు. సాదాబైనామా, భూశుద్ధీకరణ, ప్రభుత్వం అమలు చేస్తున్న కేసీఆర్ కిట్ వంటి పథకాలెన్నో విజయవంతంగా నడిపించామని వివరించారు. ఒక దశలో ఆయన వెళ్లినప్పటికీ నూతన భవన నిర్మాణం పూర్తయిన అనంతరం జగి త్యాల జిల్లాకు కలెక్టర్‌గా రావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముషారఫ్‌ను బగ్గిలో ఊరేగించారు. జాయింట్ కలెక్టర్ రాజేశం, మెట్‌పల్లి సబ్‌కలెక్టర్ గౌతమ్, డీఆర్వో శ్యామ్‌ప్రకాశ్, ఆర్డీవో నరేందర్, వివిధ మండలాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



స్టెప్పు వేస్తున్న ముషారఫ్ అలీ

మెట్‌పల్లి సబ్ కలెక్టర్‌గా గౌతమ్ బాధ్యతలు

మెట్‌పల్లి(కోరుట్ల): మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్‌గా గౌతమ్ పొట్రూ గురువారం బాధ్యతలు తీసుకున్నారు. రెండురోజుల క్రితం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పలువురి ఐఏఎస్‌లను బదిలీ చేసింది. ఇందులో భాగంగా ఇక్కడ సబ్‌కలెక్టర్‌గా ఉన్న ముషారఫ్ అలీని జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా బదిలీ చేసి ఆయన స్థానంలో వెకేన్సీలో ఉన్న గౌతమ్ పొట్రూను నియమించింది. ఈ మేరకు సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు చెందిన తాను మహబూబ్‌నగర్‌లో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశానన్నారు. సబ్ కలెక్టర్‌గా మెట్‌పల్లికి తొలి పోస్టింగ్‌పై వచ్చిన తాను డివిజన్‌లో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి కృషిచేస్తానని చెప్పారు. అంతకుముందు సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, మండలాల రెవెన్యూ ఉద్యోగులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.



గౌతమ్‌కు స్వాగతం పలుకుతున్న ముషారఫ్ అలీ

రోళ్లవాగుకు డీపీ ఏర్పాటుచేసి ఎర్రచెరువు నింపాలి

- రైతులకు మేలు చేసేలా పనులు ఉండాలి
- డీపీ ఏర్పాటుకు కృషి..
- ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



చెక్‌డ్యాం ప్రదేశాన్ని పరిశీలిస్తున్న జీవన్‌రెడ్డి

బీర్‌పూర్(జగిత్యాల): రోళ్లవాగు ప్రాజెక్టుకు ప్రత్యేక డీపీని ఏర్పాటుచేసి తుంగూర్ ఎర్రచెరువును నింపాలని జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కోరారు. మండలంలోని కందెనకుంట వద్ద నిర్మించే చెక్‌డ్యాం ప్రదేశాన్ని గురువారం ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ బీర్‌పూర్ మండలంలోని అన్నిగ్రామాలు రోళ్లవాగు, బుగ్గనీటి మీదనే సాగుకు ఆధారపడి ఉన్నాయన్నారు. ఇప్పటివరకు రోళ్లవాగులో నీరు ఉన్నంత కాలం దానినుంచి ఊటగా(బుగ్గ) వెళ్లే నీటితో నర్సింహులపల్లి రైతులు 200 ఎకరాలు భూములను సాగు చేసుకుంటున్నారని తెలిపారు. కొంతనీరు ఎర్రచెరువులోకి వెళ్లేదని పేర్కొన్నారు. ఇటీవలే ఇదే ఊటనీరుకు తుంగూర్ శివారులోని కందెనకుంట వద్ద చెక్‌డ్యాం నిర్మించి ప్రత్యేక కాలువ ద్వారా ఎర్రచెరువుకు నీటిని తరలిస్తామని ఇరిగేషన్ అధికారులు సర్వే నిర్వహించారని, బుధవారం కలెక్టర్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారని అన్నారు. అయితే రోళ్లవాగు ఆధునీకరణలో భాగంగా బుగ్గనీరు రోళ్లవాగులోనే విలీనమై ఊట నీరు బయటకు వెళ్లే ప్రసక్తేలేదని పేర్కొన్నారు. రోళ్లవాగు ఆధునీకరణతో బుగ్గకింది ఆయకట్టుకు నీరందే పరిస్థితి లేదని, అధికారులు ఈ ఆయకట్టుకు ప్రత్యేక తూమును ఏర్పాటుచేయనున్నారని తెలిపారు. అక్టోబర్‌లో ఇరిగేషన్, ఎస్సారెస్పీ అధికారులు సర్వే నిర్వహించి రోళ్లవాగుకు ప్రత్యేక డీపీని ఏర్పాటు చేసి ఎర్రచెరువును నింపడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించారని, అయితే ఇప్పుడు డీపీని పక్కన పెట్టి అధికారులు చెక్‌డ్యాం నిర్మిస్తామని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోందని పేర్కొన్నారు. ఈ విషయమై భారీనీటిపారుదలశాఖ మంత్రిని కలిసి సర్వే కాపీని చూపించి వాస్తవ పరిస్థితులను వివరిస్తానని చెప్పా రు. డీపీనీ ఏర్పాటు చేసేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు రైతులకు సంబంధించి ఏదైనా పనిచేసేటప్పుడు వారికి మేలు జరిగేలా ఉండాలేగానీ.. రాజకీయ లబ్ధికోసంకాదని సూచించారు. ఇంజినీరింగ్ అధికారుల సాంకేతిక నైపుణ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ఎర్రచెరువుకు నీళ్లు తీసుకురావడం బాధ్యతగా పనిచేస్తానని, రైతులు అధైర్యపడొద్దని అన్నారు. ఎర్రచెరువు నిండితే తుంగూర్ రైతులకేగాక కొల్వాయి, రేకులపల్లి రైతులకు మేలు కలుగుతుందని, దీనికోసం రైతులతో కలిసి రోళ్లవాగుకు డీపీని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం రోళ్లవాగు ఆధునీకరణ పనులను పరిశీలించి డీఈ ఛక్రునాయక్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 1ఎల్‌కు ఒకరోజు అదనంగా నీటిని విడు దల చేయాలని కోరారు. జెడ్పీటీసీ భూక్యసరళ, వైస్ ఎంపీపీ కోండ్ర రాంచందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఇబ్రహీం, కాంగ్రెస్ మండలప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసె జితేందర్, నాయకులు మసర్తి రమేశ్, అర్షకోట రమేష్‌బాబు, ఆకుల రాజిరెడ్డి ఉన్నారు.

మా గ్రామాన్ని అభివృద్ధి చేయండి..



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

జగిత్యాలటౌన్: తమ గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటుచేసి అభివృద్ధి చేయాలని కోరుతూ మేడిపల్లి మండలం మాచాపూర్ శివారు పల్లెవాసులు కలెక్టరేట్ ఎదుట గురువారం నిరసన తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. తమ పల్లెను 1980లో మాచాపూర్ గ్రామానికి అనుసంధానం చేసి గ్రామ పంచాయతీ ఏర్పాటుచేశారని, అప్పటినుంచి ఓట్లకు, ఇంటిపన్నులకు మాత్రమే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ హోదా కల్పించి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు లక్ష్మి, పద్మ, జమున, పుష్ప, గంగం, కిషన్, పేంటయ్య, రేష్మ, నర్సయ్య పాల్గొన్నారు.

తల్లుల మరణాలు సంభవించకుండా చూడాలి

జగిత్యాల: తల్లుల మరణాలు సంభవించకుండా గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో సుగంధిని అన్నారు. ఐఎంఏ హాల్‌లో వైద్య శాఖ సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. తల్లుల మరణాలు సంభవించకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు. అసాధారణ గర్భిణి కేసులు గుర్తించి త్వరితగతిన చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. గైనకాలజిస్ట్ ద్వారా వైద్య సలహాలు, పూర్తి చికిత్స, పోషకాహారం, ఐరన్ పోలిక్ అందించేలా చూడాలన్నారు. ప్రసవాల సమయంలో, తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించాలన్నారు. డెప్యూటీ డీఎంహెచ్‌వో జైపాల్‌రెడ్డి, సమియోద్దీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే 'స్వచ్ఛ సర్వేక్షణ్'లో చోటు



జగిత్యాల: పట్టణాల్లో పరిశుభ్రత పెంచేందుకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ సర్వేక్షన్‌లో చోటు కోసం అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. పోచమ్మవాడలోని 1వ వార్డులో చెత్త పడేసే స్థలం గుర్తించి వాటిని గురువారం శుభ్రం చేశారు. అక్కడ ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శుభ్రం చేసిన ప్రదేశాల్లో మళ్లీ చెత్త వేస్తే జరిమానా విధించడంతో పాటు చర్యలు తీసుకుంటామన్నారు. తమ వార్డుల్లో ఏమైనా సమస్యలుంటే జగిత్యాల సిటిజన్ బడ్డీ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని కోరారు. మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్లు బండారి వాణి, వొల్లం లక్ష్మి, విజయలక్ష్మి, తాడెపు అనురాధ, పులి సునీత, బింగి రవీందర్, ఎనుగుల నిర్మల, అసియా సుల్తానా, కో ఆప్షన్ మెంబర్ గంగాధర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



గస్తీ..కుస్తీ..!

- కాపలాకాస్తున్నా ఆగని చోరీలు
- రాయపట్నంలో దొంగల బెడద
- రాత్రుళ్లు నిద్రహారాలకు జనం దూరం
- భయాందోళనలో గ్రామస్తులు
- పోలీసులు పట్టించుకోవాలని విన్నపం

ధర్మపురి : దొంగల బెడద రోజురోజుకు పెరుగుతోంది. తాళాలు వేసిన ఇళ్లతోపాటు యజమానులున్న ఇళ్లల్లో నూ చోరీ చేయడానికి యత్నిస్తున్నారు. ఏ సమయం లో ఏ ఇంటిని దోచుకుంటారోనని గ్రామస్తులు భయాందోళనలు చెందుతున్నారు. దీంతో కంటి మీద కునుకు కరువైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.



రాయపట్నంలో దొంగల భయంతో భయాందోళన చెందుతున్న గ్రామస్తులు

కంటి మీద కునుకు లేదు...

మండలంలోని రాయపట్నం గ్రామంలో 15రోజుల నుంచి దొంగల బెడద ఎక్కువైంది. ఎక్కడ దొంగతనాలకు పాల్పడు తారోనని వాడవాడనా జనం చలికి మంటలు కాచుకుంటూ రాత్రి నిద్రహారాలు మాని కాపాలా కాస్తూ కూర్చుంటు న్నారు. తాళాలు వేసిన ఇళ్లే కాకుండా ఇళ్లలో నిద్రిస్తున్న సమ యంలో చోరీలు జరుగుతుండడంతో ఆందోళన కలిగిస్తోంది. ఒక వాడకు చెందిన వారంతా భోజనం తిని నిద్రించాల్సిన వారు దొంగల భయంతో ఓ చోట మంటలు కాచుకుంటూ కాలయాపన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. జాతీయ రహ దారి నుంచి సుమారు కిలోమీటర్ల వరకు గ్రామం ఉంటుంది. రాయపట్నం పంచాయతీ పరిధిలో ఇప్పలపల్లెకూడాది ఉంటుంది. రహదారికి దూరంగా ఉండడంతో దొంగలు చోరీలకు పాల్పడే ప్రయత్నాలు చేస్తున్నారు.

పది రోజులుగా భయాందోళన

గడిచిన పదిరోజుల్లో పలువురి ఇళ్లలో చోరీకి ప్రయత్నాలు చేశారు. గ్రామానికి చెందిన అక్కలి శ్రీనివాస్ ఇంటికి బయట బెడాలు వేసి పక్కనున్న గది తలుపులకు రంధ్రాలు చేస్తుండగా చప్పుడుతో ఇంట్లో ఉన్నవారు అరవడంతో పారిపో యినట్లు తెలిపారు. ఐదురోజుల క్రితం అదేవిధంగా గ్రామానికి చెందిన ఎంబటి రాజ్‌కుమార్ ఇంటిలో ప్రయత్నాలు జరిగాయి. ప్రతీరోజు రాత్రి పోలీసుల వాహనం గ్రామంలోకి వెళ్లకుండా జాతీయ రహదారి వరకు వచ్చి వెళ్లిపోతుంది.


బిక్కు బిక్కుమంటున్నాము



పదిహేను రోజుల నుంచి ఊర్లో అందరు దొంగల భయాంతో బిక్కుబిక్కుమంటున్నాం. ఏ సమ యంలో ఎవరి ఇంట్లోపడు తారోననే భయం వెంటాడుతోంది. ఇంటి యజమానులు రాత్రి అన్నం తిన్నాక వాడ వాడల్లో మంటలు కాచుకుంటూ కాలయాపన చేస్తు న్నారు. నిద్రహారాలకు దూరమయ్యారు.

- నర్సవ్వ, రాయపట్నం

పోలీసులు గ్రామంలో తిరగాలి



పోలీసులు రాత్రుల్లో వాహనాల్లో తిరిగితే మేం కంటి నిండ నిద్రపో తాం. పోలీసుల వాహనం ఊర్లోకి రావడం లేదు. రోడ్డుపైకి అచ్చి వెళ్లిపోతుంది. రాయపట్నంలో పోలీసుల గస్తీ ఏర్పాటు చేయాలి.

- లస్మవ్వ, రాయపట్నం

• ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

ధర్మపురి : మండ లంలోని తుమ్మె నాల గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్ చెట్లతీగలతో ప్రమాదం పొంచిఉంది. జన సంచారంలోని ఈ ట్రాన్స్‌ఫార్మర్ చెట్ల తీగతో ప్రమాదం జరిగే అవకాశం లేక పోలేదు.



వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346643

న్యూస్ బాక్స్

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

పెగడపల్లి: గ్రామాల అభివృద్ధికి ప్రజలు, వార్డుసభ్యులు సహకరించాలని పలువురు సర్పంచులు అన్నారు. మండలంలోని మద్దులపల్లి, నంచర్ల. ఏడుమోటలపల్లి, అయితిపల్లి, వెంగళాయిపేట, బతికపలి, దీకొండ, గ్రా మాల్లో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సాధారణ సమావే శాలు జరిగాయి. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించి నిధులు, వ్యయం, ఆదాయ వివరాలను కార్యదర్శులు చదివి వినిపించారు. మురికి కాల్వల నిర్వహణ, అంతర్గత రోడ్లు, మంచినీటి పథకాలు తదితర వాటిపై చర్చించి, అభివృద్ధి పనుల ప్రణాళిక తయారు చేశారు. ఆయాగ్రామాల సర్పంచులు నాగలక్ష్మీ, రాజమల్లు, అరుణ, స్వప్న, విమల, జలుపతి, ఎంపీటీసీలు కృష్ణహరి, నీరజ, కో–ఆప్షన్ సభ్యుడు మహ్మద్ జానీపాష, పంచాయతీ కార్యదర్శులు గంగాధర్, వాజిద్, రాజు, గంగాసింగ్, శివపాల్ సింగ్, షరీఫ్, ఉప సర్పంచులు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

శ్రమదానంతో గుంతలు పూడ్చివేత

బుగ్గారం: బుగ్గారం గ్రామం నుంచి జాతీయ రహదారి 63 వరకు గల గ్రామ రహదారిపై ఏర్పడిన ప్రమాదకర గుంతలను టీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో యువకులు శ్రమదానంతో పూడ్చివేశారు. టీఆర్ఎస్ కార్యక ర్తలు, యువత కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇరుపక్కల గల ముళ్లపొదలు తొలగించారు. టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జోగనపెల్లి సుచేందర్ , సర్పంచ్ శరత్, నాయకులు రామకృష్ణ, ఎస్కే జుబేర్, సురేంద ర్, అనిల్, రాహుల్,రాకేశ్, మూర్తి, సునీల్, సురేశ్, సోయల్, గణేశ్, కార్తీక్, వినయ్, నవీన్ తదితరలు పాల్గొన్నారు.

మృతదేహాన్ని రప్పించేందుకు ఏర్పాట్లు

బుగ్గారం: డిసెంబర్ 28వ తేదీన మండలంలోని యశ్వంతరావుపేట గ్రామానికి చెందిన మరికంట గంగయ్య(55) దుబాయిలో గుండెపోటుతో మృతి చెందగా అతడి మృతదేహాన్ని స్వగ్రామం రప్పించేందుకు ఏర్పాట్లు చేశామని సర్పంచ్ కోల రాజు అన్నారు. ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లగా ఆయన ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులతో,అధి కారులతో మాట్లాడి మృతదేహాన్ని వీలైనంత త్వరగా రప్పించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. నేడు లేదా రేపు గంగయ్య మృతదేహం స్వగ్రామానికి చేరుకునే అవకాశం ఉందని సర్పంచ్ తెలిపారు.

ఫేస్‌బుక్ పోస్టుకు స్పందించిన దాతలు

గొల్లపల్లి: మండలంలోని శ్రీరాములుపల్లి గ్రామానికి చెందిన బోదాసు జ్యోతికి కళ్లు కనపడవు. తల్లిదండ్రులు లే ని, అయిన వాల్లు లేని అనా థ. వీరి దీన స్థితి చూసి గ్రా మానికి చెందిన కిష్టంపేట రమేశ్‌రెడ్డి ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. ఫేస్‌బుక్ పోస్టు రిసీవ్ చేసుకున్న మిత్రురాలు జగి త్యాలకు చెందిన బోనాల సునీతరావు స్పందించి ఇల్లు కట్టించేందుకు ముందుకు వచ్చారు. త్వరలోనే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించ నున్నట్లు తెలిపారు.



వికలాంగురాలికి సహాయం చేస్తున్న దాత

మేకల అపహరణ

బుగ్గారం: మండలంలోని సిరికొండ గ్రామంలో నక్క కొమురయ్యకు చెందిన రెండు మేకలను మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన సంఘ టన ఆలస్యంగా వెలుగుచూసింది. కొమురయ్య తన గృహానికి సమీపంలోని పాకలో మేకలు కట్టేసి ఆరుబయ ట నిద్రిస్తుండగా మంగళవారం కారులో వచ్చి దొంగిలిచి నట్లు బాధితుడు వాపోయాడు. తాను బయటకు వచ్చే లోగా తనవైపు రాళ్లు విసిరి పారిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. సుమారు 20 వేల విలువ ఉంటాయని స్థానికులు తెలిపారు. బుధవారం అర్ధరాత్రి శెకెల్ల గ్రామం లోని 3 ట్రాక్టర్లకు సంబంధించిన బ్యాటరీలతోపాటు ఇతర ఉపకరణాలు చోరీకి గురైనట్లు గ్రామస్తులు తెలి పారు. గ్రామంలోని పొలాల్లో వ్యవసాయ పనులు జరుగు తుండడంతో దమ్ముచేసిన ట్రాక్టర్లను పొలాల్లోనే ఉంచుతు న్నారు. ఈ ఘటనలో సుమారు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు.

లోకల్ వాయిస్

పైపులైన్ లీకేజీ సరి చేయాలి



బుగ్గారం: మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపం లో గ్రామానికి తాగునీరు అందించే పైపులైన్ పగిలిపోవడంతో నీరంతా వృథాగా పోతోంది. అంతే కాకుండా పరిసరాలన్నీ బురదమయం గా అవుతున్నాయి. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వెంటనే అధికారులు స్పందించి వెంటనే మరమ్మతు చేసి నీటి వృథాను అరికట్టాలి.

- పొన్నం సత్తయ్య, బుగ్గారం గ్రామం



మన ధర్మపురి
సాక్షి జగిత్యాల
శుక్రవారం । జనవరి । 5 । 2018

వెండితెర



హలో:
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీఏ: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
ఎంసీఏ: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీఏ:నటరాజ్ (జగిత్యాల – 221263) 11.00, 2.00, 6.00, 9.00 .

ఉపాధి పనులు త్వరగా పూర్తి చేయాలి

• చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

ధర్మపురి : నిరుపేదలకోసం ప్రభుత్వం అందించిన పనులను ఉపాధిహామీ ద్వారా త్వరగా పూర్తి చేయాలని చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురిలోని ఆర్‌అండ్‌బీ వసతి గృహంలో గురువారం ఉపాధి ఏపీడీ, ఏపీవోలతో పనుల ప్రగతిపై రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు ఏ స్థాయి వరకు చేరాయని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా శ్మశాన వాటికలు, పాఠశాలల్లో కిచెన్‌షెడ్లు, మరుగుదొడ్లు, డంపింగ్‌యార్డ్స్, గొర్రెల పెంపకం షెడ్లు, ఇంకుడు గుంతల షెడ్లు తదితర వాటి నిర్మాణాలు తెలుసుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎస్సారెస్పీ కాలువల్లో పిచ్చిమొక్కలున్న చోట ఉపాధి పనుల ద్వారా తొలగించి వచ్చే సీజన్ వరకు చివరి ఆయకట్టుకు నీరందేలా పనులు చేపట్టాలని కోరారు. కార్మికుల సంక్షేమంకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీమాపై గ్రామాల వారీగా అవగాహన కల్పించి ప్రతీమండలంలో 10 వేల మంది చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గతేడాది యశ్వంతరావ్‌పేటలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ.5 లక్షలు బీమా, రూ.6 లక్షలు ప్రభుత్వపరంగా మొత్తం 11 లక్షలు పక్షం రోజుల్లో అందిస్తామని అందుకు బీమాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏపీవోలకు సూచించారు. ఈ పనులన్నీ ఉపాధి ద్వారా పూర్తి చేయాలని కోరారు.



రివ్యూ సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ఈశ్వర్

ఎమ్మెల్యే క్వార్టర్ పనులు పరిశీలన

ధర్మపురి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఎమ్మెల్యే క్వార్టర్ పనులను గురువారం చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. క్వార్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుకు మ్యాపు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండపెల్లి మమత, దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాదినేని రాజేందర్, వైస్ ఎంపీపీ అయ్యోరి రాజేశ్, సర్పంచ్ సంగి సత్తమ్మ, సౌల్ల భీమన్న, పులిశెట్టి మల్లేశం, కోఆప్షన్ మెంబర్ ఆసిఫ్, మాన్య శంకర్, ఏపీడీ నర్సింహులు, ఏపీవోలు అనిల్, అనిల్, సృజన్, రవి, టీఏలు రాజ్యలక్ష్మీ, స్వప్న తదితరులున్నారు.

మందకృష్ణను తక్షణమే విడుదల చేయాలి

• ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్

బుగ్గారం: ఎస్సీల వర్గీకరణ గురించి సీఎం కేసీఆర్ రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడి 45 రోజులు గడుస్తున్నా వర్గీకరణపై కేంద్రం నుంచి ఎలాంటి కదలిక లేనందున తక్షణమే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి వర్గీకరణకు కృషి చేయాలని డిమాండ్ చేస్తూ బుగ్గారం ఎమ్మార్పీఎస్ నాయకులు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. దాదాపు అరగంటపాటు వాహనాల రాకపోకలు స్తంభించాయి. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం ఎస్సై మధుకర్ సంఘటనా స్థలికి చేరుకొని నాయకుల ధర్నాను విరమింపజేశారు. అనంతరం ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బెట అశోక్ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం పోరాడుతున్న మందకృష్ణను అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. తక్షణమే మందకృష్ణను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ బిల్లుకోసం చొరవ తీసుకొని బడుగు బలహీన వర్గాలపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండలాధ్యక్షుడు నక్క జితేందర్, నాయకులు మ్యూల్, అనిల్, లోకేశ్, రాకేశ్, వంశీ, వినయ్, సోకేశ్, కొమురయ్య, రమేశ్, ప్రవీణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి : మందకృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా గురువారం ధర్మపురిలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు.



బుగ్గారంలో ధర్నా చేస్తున్న నాయకులు

ఎమ్మార్పీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకోతో ఇరువైపు వాహనాలకు అంతరాయం ఏర్పడింది. నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ ఉపవాస దీక్షపై ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ భవన్‌లో దీక్ష చేపడుతున్న మందకృష్ణను పోలీసులు అరెస్టు చేశారని తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీల ఏబీసీడీల వర్గీకరణపై బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దబ్బెట అశోక్, సుద్దాల నరేశ్, కొమ్ము గంగాధర్, చంద్రశేఖర్ భీమయ్య, కట్ట లక్ష్మన్, ఆవునూరి సత్తయ్య తదితరలున్నారు.

బోరింగ్ వద్ద పనులు ప్రారంభం

ధర్మపురి : ధర్మపురిలోని గాంధీ విగ్రహం వద్ద నున్న బోరింగ్ నీరు వెళ్లడానికి పైపులైన్ లేక వాడకపు నీరంతా రహదారిపైకి చేరి దుర్గంధంగా తయారైంది. కొంతకాలం నుంచి ఈ సమస్యను పరిష్కరించిన వారు లేరు. మంగళవారం బోరింగ్ వద్ద నున్న నీటిని తహసీల్దార్ నవీన్‌కుమార్ పరిశీలించి పంచాయతీ ఈవోకు ఫోన్‌ద్వారా సమస్య వివరించారు. స్పందించిన ఈవో బుధవారం పంచాయతీ లేబర్లతో తాత్కాలికంగా ఇంకుడు గుంత తవ్వించి తర్వాత పర్మినెంటు పరిష్కారం చేస్తానని తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం



గొల్లపల్లి(వెల్గటూర్): వెల్గటూర్ మండలంలోని పాతగూడూర్ గ్రామంలో కరీంనగర్‌కు చెందిన మాక్స్‌క్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు గ్రామంలోని వివిధ రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి 200 మం ది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఆసుపత్రి ఇంచార్జీ కిరణ్ మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారి కోసం తక్కువ ఖర్చులో వివిధరకాల ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయన్నారు.

ఎస్సారెస్పీ నీటితో లింగాపూర్ చెరువు నింపాలి

పెగడపల్లి: మండలంలోని లింగాపూర్ పెద్ద చెరువును ఎస్సారెస్పీ నీటితో నింపాలని కాంగ్రెస్ ధర్మపురి ఇన్‌చార్జీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రభుత్వం, ఎస్సారెస్పీ అధికారులను డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు, రైతులతో కలిసి గురువారం పెద్ద చెరువును పరిశీలించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా రెండేళ్ల నుంచి చెరువులో నీరు చేరక ఆయకట్టు కింద భూములు పంటల సాగుకు నోచుకోక రైతులు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. మిష న్ కాకతీయ కింద ఈ చెరువును రూ. కోటి వెచ్చించి మరమ్మతు చేయించినా రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూర లేదన్నారు. చెరువు నింపేందుకు అధికార పార్టీ నాయకులు ఎలాంటి ప్రయత్నాలు చేయక పోవడం శోచనీయమన్నారు. బతికపల్లి ఎంపీటీసీ కృష్ణహరి, మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు పూసల తిరుపతి, నర్సయ్య, హన్మయ్య, లక్ష్మన్, రాజేశం, తిరుమల్‌రావు, రైతులు ఉన్నారు.



రైతులతో మాట్లాడుతున్న లక్ష్మణ్‌కుమార్

Zone Guide

రెండు సంఘాల్లో అందుబాటులో ఎరువులు



పెగడపల్లి: పెగడపల్లి, నంచర్ల సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమగు ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆయా సంఘాల చైర్మన్లు వోరుగంటి రమణారావు, అమిరిశెట్టి లక్ష్మీనారాయణ గురువారం తెలిపారు. డీఏపీ, యూరియా, గ్రోమోర్ 20:20 ఎరువులు ఎమ్మార్పీ ధరలకే బయోమెట్రిక్ విధానం ద్వారా అందిస్తామని తెలిపారు. ఎరువులు అవసరమున్న రైతులు ఆధార్‌కార్డులు వెంట తెచ్చుకోవాలని వారు సూచించారు.

నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా రాజయ్య



రాచకొండ రాజయ్య

గొల్లపల్లి: మండలంలోని తిర్మలాపూర్ గ్రామ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా రాచకొండ చిన్న రాజయ్య ఎన్నికయ్యారు. సంఘం కార్యాలయంలో గురువారం జరిగిన ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా రాచకొండ పెద్ద రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ లక్ష్మన్, కోశాధికారిగా రాచకొండ నడిపి రాజయ్య ఎన్నికయ్యారు. సంఘం అధ్యక్షుడు రాచకొండ రాజయ్య మాట్లాడుతూ కులస్తులకు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఇంటర్వ్యూ



వివేక్
అంశం : భగీరథ పనులు
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ధర్మపురి



ధర్మపురి :

ప్రశ్న: నియోజకవర్గంలో మిషన్ భగీరథ కింద చేపడుతున్న వాటర్ ట్యాంకులెన్ని?

జవాబు: నియోజకవర్గంలో మొత్తం 122 వరకు ట్యాంకు నిర్మాణాలు చేపడుతున్నాం.

ప్రశ్న: మండలాల వారీగా ఎన్నెన్ని చేపడుతున్నారు. వాటి వివరాలు?

జవాబు: నియోజకవర్గంలో మొత్తం 122 ట్యాంకులు నిర్మాణం చేపడుతున్నాం. వాటిలో ధర్మపురి, బుగ్గారం మండలాల్లో 36 ట్యాంకులు, గొల్లపల్లిలో 29, పెగడపల్లిలో 29, వెల్గటూర్‌లో 28 ట్యాంకులు నిర్మిస్తున్నాం.

ప్రశ్న: ట్యాంకుల ప్రగతి ఎంత వరకు వచ్చాయి.

జవాబు: కొన్ని ట్యాంకులు పునాది దశలో, మరికొన్ని స్టేజింగ్ ప్రగతిలో, కొన్ని బాటమ్ స్లాబ్ లెవల్, మరికొన్ని టాప్‌స్లాబ్ లెవల్‌లో పనులు కొనసాగుతున్నాయి.

ప్రశ్న: ధర్మపురి మండలంలో అంతర్గత పైప్‌లైన్ ఎంత, ఎన్ని ఇళ్లకు నల్లాల కనెక్షన్లు ఏర్పాటు చేస్తారు.

జవాబు: ధర్మపురి మండలంలో 90,405 కి.మీ అంతర్గత పైపులైన్ మంజూరైంది. అదే విదంగా 12,671 ఇంటి నల్లాలు ఏర్పాటు చేస్తారు.

ప్రశ్న: మిషన్ భగీరథ ట్యాంకు పనులు ఎప్పటిలోగా పూర్తిచేస్తారు?

జవాబు: వచ్చే మార్చిలోగా పనులు పూర్తిచేసి ఇంటింటికి నల్లా నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

హలో సాక్షి..
కోరుట్ల : 9440061630, కోరుట్ల టౌన్ : 9948187248, కోరుట్ల రూరల్ : 9441441764 మెట్‌పల్లి : 9848499500, ఇబ్రహీంపట్నం : 9553955661, మల్లాపూర్ : 9949874862 కథలాపూర్ : 9346651478



కోరుట్లటౌన్: పట్టణంలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతోంది. కోతులు గుంపులు గుంపులుగా ఇండ్లపైకి వస్తున్నాయి. గూనెపెంకల్ని పీకేస్తున్నాయి. ఇండ్లలోకి చొరబడి తినుబండారాలు ఎత్తుక పోతున్నాయి. బెదిరిస్తే గాయపరుస్తున్నాయి. కోతుల నుంచి రక్షించాలి. – పడాల శశిధర్, కోరుట్ల

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440061630, 9848499500

కోరుట్లటౌన్: కోరుట్ల మున్సిపాల్టీ స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో 4041 నగరాల్లో చోటు దక్కించుకుంది. మంచి ర్యాంకు సాధించేందుకు మున్సిపల్ యంత్రాంగం సన్నద్ధం అవుతోంది. నిరంతర పర్యవేక్షణతో పారిశుద్ధ్యం పనులు నిర్వహిస్తోంది. చెత్త వేస్తున్న ప్రదేశాలను గుర్తిస్తూ, చెత్తను తొలగించి, వేయవద్దని ముగ్గులు వేస్తున్నారు. మరోచోట చెత్త వేస్తే, తీసేసి, అదేచోట రూ.500 వందలు జరిమానా అని రాస్తూ ప్రచారం చేస్తున్నారు.



కోరుట్లలోని వార్డులో చెత్త ఉన్న దృశ్యం

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సన్నద్ధం

- రాత్రి, ఉదయం పరిసరాలు పరిశుభ్రం
- స్వచ్ఛ యాప్‌తో సమస్యల పరిష్కారం
- చెత్త వేయొద్దని ముగ్గులు వేస్తూ వినూత్న ప్రచారం



జరిమానా తెలుపుతూ వేసిన ముగ్గు

స్వచ్ఛ సర్వేక్షణ్ 2018

దేశంలోని 4041 నగరాలను స్వచ్ఛ నగరాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 ప్రవేశపెట్టింది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పట్టణ ప్రజల కోసం ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన పలు అభివృద్ధి పనులు, పరిసరాల–పరిశుభ్రత, తడి, పొడి చెత్త సేకరణ, ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి, కార్యాలయాల్లో, పాఠశాలల్లో, పెట్రోల్ బంక్‌ల్లో టాయిలెట్స్ ఉపయోగంలోకి తీసుకరావడం, పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు–వినియోగం, ప్రజల భాగస్వామ్యంతో మొక్కలను పెంచడం, పరిసరాలు చెత్త, ప్లాస్టిక్ రహిత ప్రదేశాలుగా తీర్చిదిద్దడం వంటి పనులు చేపడుతూ, నిరంతర పర్యవేక్షణ చేస్తూ స్వచ్ఛ పట్టణం దిశగా అడుగులు వేస్తోంది. కేంద్ర పరిశీలక బృందం నగరాలను జనవరి నెల నుంచి మార్చి నెల ముగిసే వరకు పర్యటించి, ర్యాంకులు కేటాయించనున్నారు.

అవగాహన సమావేశాలు

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా కోరుట్ల పట్టణంలో మున్సిపల్ యత్రాంగం పని చేస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో స్వచ్ఛ కోరుట్లను తీర్చిదిద్దుటకు సన్నద్ధం అయ్యారు. ఈ నేపథ్యంలో అన్ని వార్డుల్లో అవగాహన ర్యాలీలు చేపట్టారు. వార్డుల్లో చెత్త సేకరణ , పరిసరాల పరిశుభ్రత పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. చెత్తను మున్సిపల్ వాహనాల్లో మాత్రమే వేయాలని, రోడ్లపై వేయవద్దని సూచిస్తున్నారు.రాత్రి, ఉదయం రహదారులను పరిశుభ్రం చేయిస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. స్వచ్ఛ యాప్ ప్రవేశపెట్టి అన్ని వార్డుల్లో సమస్యలకు చెక్ పెడుతున్నారు. పశువులు. పందులు రహదారుల వెంట జనావాసాల్లో ఉండకుండా అన్ని చర్యలు చేపడ్తున్నారు.

అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ కోరుట్ల



పట్టణ ప్రజల భాగస్వామ్యంతో పటణాన్ని స్వచ్ఛతో ముం దుంచుతాం. ఇంటింటికీ తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్నాం. ప్లాస్టిక్, చెత్త రహిత పట్టణంగా కోరుట్లను తీర్చిదిద్దేందుకు అవగాహన, నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాం. రాత్రి, ఉదయం పరిసరాలు పరిశుభ్రత, సత్వర సమస్యలకు కోరుట్ల స్వచ్ఛ యాప్‌ను అందుబాటులోకి తెచ్చాం.

-అల్లూరి వాణిరెడ్డి మున్సిపల్ కమిషనర్, కోరుట్ల

న్యూస్ బాక్స్

మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు

కథలాపూర్: మండలంలోని తక్కళ్లపెల్లిలో హరితహారంలో నాటిన మొక్కలకు లయన్స్‌క్లబ్, జ్యోతి పాఠశాల ఆధ్వర్యంలో గురువారం 20 ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిరెడ్డి, టీఆర్ఎస్ నేత జిల్లా రాజు, యువకులు పాల్గొన్నారు.

వ్యవసాయ విస్తరణ కార్యాలయం ప్రారంభం

కోరుట్లరూరల్: మండలంలోని మోహన్‌రావుపేటలో వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయాన్ని గ్రామ సర్పంచ్ రాజేష్ గురువారం ప్రారంభించారు. వ్యవసాయానికి సంబందించిన సూచనలు, సలహాలు, సేవలను రైతులకు అందించడానికి కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు.ఏఈవో సంధ్యారాణి, రైతులు వినోద్, మహేష్, రాజేష్, ఎర్రన్న పాల్గొన్నారు.

శిక్షణా తరగతులు విజయవంతం చేయాలి

కోరుట్లరూరల్: టీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 6, 7 తేదిల్లో నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లో తెలుగు రాష్ట్రాల రాజకీయ శిక్షణా తరగతులకు జిల్లా ప్రజలు భారీగా తరలివచ్చి విజమయవంతం చేయాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వనతడుపుల అంజయ్య పిలుపునిచ్చారు. మండలంలోని కల్లూరులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మాదిగలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

బదిలీలు,పదోన్నతులు చేపట్టాలి

ఇబ్రహీంపట్నం: రెండేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేక ఉపాధ్యాయులు నష్టపోతున్నారని, వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా రవీంద్రచారి అన్నారు. గురువారం మండల కేంద్రం, అమ్మక్కపేటల్లో ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎఆర్‌వి రమణరావు, మండలశాఖ అధ్యక్షుడు సుద్దాల శ్రీధర్, ప్రదాన కార్యదర్శి వెంకటరత్నం, యూనియన్ నాయకులు రాజన్న, రవీందర్ పాల్గొన్నారు.

జూట్ బ్యాగులు వాడాలి

కోరుట్ల: ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా జ్యూట్ బ్యాగులు వాడి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి కోరారు. గురువారం కోరుట్ల బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ బ్యాగుల వాడకంతో అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. గతంలో మున్సిపల్ తరపున పంపిణీ చేసిన బట్ట సంచీలతో పాటు జ్యూట్ బ్యాగులు వినియోగించుకోవాలన్నారు. ఇళ్లలో తడిపొడి చెత్తను వేరుగా చేసి మున్సిపల్ తరపున అందించిన సంచుల్లో వేసి పారిశుద్య సిబ్బందికి ఇవ్వాలన్నారు. మొక్కలను కాపాడతున్న విద్యార్థులతో పాటు స్వచ్ఛంద సంస్థల నిర్వహాకులను ఆమె అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రతిజ్ఞ చేయించారు. డీఈ ప్రభాకర్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాజయ్య, పాఠశాల హెచ్‌ఎం భూపతి ఉన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి

లోకల్ వాయిస్

షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలి



మల్లాపూర్: ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం ఎన్నికల వాగ్ధానానికి కట్టుబడి తెరిపించి నడుపించాలి. ఫ్యాక్టరీ మూతపడటంతో చెరుకు రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– అల్లూరి ఆదిరెడ్డి–మల్లాపూర్



వెండితెర



తెలుగు

ఒక్కక్షణం: సాయికృష్ణ(మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;
ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి: లక్ష్మీ (కోరుట్ల)11.30, 2.30, 6.30, 9.30;
2 కంట్రీస్ : కిన్నెర(కోరుట్ల) 11.30, .30,6.00,9.00;
ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి: లక్ష్మీ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

ఆకట్టుకున్న సాంస్కృతిక ఉత్సవాలు

కథలాపూర్: మండలంలోని సిరికొండ జెడ్పీ హైస్కూల్‌లో గురువారం తెలుగు సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తెలుగు పండుగలను సాంప్రదాయబద్ధంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. దసరా, బతుకమ్మ, దీపావళి, సంక్రాంతి, ఉగాది, బోనాల పండుగలను సాంప్రదాయబద్ధంగా పూజలు చేస్తూ ప్రదర్శించారు. తెలుగు ఉపాధ్యాయుడు రామకృష్ణశాస్త్రి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిపారు. పండుగలపై ప్రదర్శనలను ఇచ్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.పుష్ప, హెచ్‌ఎం కొండ లలిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మల్లాపూర్: గిరిజనుల(ఎస్టీ)ల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని వేంపల్లి లక్ష్మీతండాలో జరిగిన భూపంపిణీలో పాల్గొని మాట్లాడారు. వేంపల్లి లక్ష్మీతండాలో మొత్తం 77 మంది గిరిజన మహిళలకు 42.5 ఎకరాల వ్యవసాయ భూమి పంపిణీ చేసినట్లు తెలిపారు. మల్లాపూర్ మండలంలోని వెంకట్రావ్‌పేటలో భరతమాత విగ్రహాన్ని ప్రారంభించి భరతమాత విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్, సర్పంచ్ ఇస్లావత్ కరుణ, ఎంపీటీసీ బిట్ల నరేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తోట శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ ఏలేటి రాంరెడ్డి, సర్పంచ్ మచ్చర్ల సాయమ్మ, ఎంపీటీసీ ఆరే సుజాత, పాల్గొన్నారు.



భూ పంపిణీ పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే

చారిత్రక కట్టడాలను సంరక్షించాలి

కోరుట్లటౌన్: పట్టణంలోని కోట బురుజులను, కోనేరును పురావస్తు శాఖ పరిధిలోకి తీసుకురావాలని గ్రామ కంఠం స్థలాన్ని ప్రజల సౌకర్యార్థం వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు వార్డు సందర్శనలో సీపీఐ నాయకులు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకుడు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, యెస్సం రాధ, రాడం అశోక్, సీపీఐ ఎంఎల్ నాయకులు చింత భూమేశ్వర్, ప్రజా సంఘాల నాయకులు పేట భాస్కర్, వృద్ధుల సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ పెద్ద దేవయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

మల్లాపూర్: మండల కేంద్రానికి చెందిన కమ్మల సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో అతడి సహచర పూర్వ విద్యార్థులు రూ.10,600 వేలు ఆర్థికసాయం అందించారు. సురేష్ త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జార్ల సాగర్, అలిశెట్టి నర్సయ్య, దేవ సునీల్, బాస లింగన్న, ఎండీ.షబ్బీర్, బోడ రవి, ఉప్పరి రాజేందర్, రాజశేఖర్, కట్ట వీరేంద్రచారి, రాజశేఖర్, రంజిత్, ప్రశాంత్, గడ్డం అశోక్, శ్రీరాముల శ్రీధర్, శివకుమార్, రాకేష్, అనిల్‌కుమార్, దేవ శ్రీను, పిప్పెర లక్ష్మణ్, చెర్ల శ్రీను పాల్గొన్నారు.

ఆవిర్భావ సభ విజయవంతం చేయాలి

మల్లాపూర్: జిల్లా కేంద్రంలో నేడు తెలంగాణ సామాజిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా ఆవిర్భా వ సభను విజయవంతం చేయాలని డీవైఎఫ్‌ఐ కార్యదర్శి రాజేష్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడ లి వద్ద వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షుడు పిప్పెర అన్వేష్, నాయకులు అజ య్, లక్ష్మణ్, రాజేష్, మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

12న యువజనోత్సవాల్లో అందరూ పాల్గొనాలి

కోరుట్లటౌన్: ఈనెల 12 నుంచి జరగనున్న యువజనోత్సవాలు విజయవంతం చేయాలని యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు బొడ్డు రాజేశ్ అన్నారు. స్థానిక సి.ప్రభాకర్ గ్రంథాలయం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. యువజనోత్సవాల్లో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అతీక్, ఉపాధ్యక్షుడు జిందం లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, నియోజకవర్గ అధ్యక్షుడు బండ మల్లేశ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శి జాల వినోద్‌కుమార్, మహేశ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

కోరుట్ల: పట్టణంలోని 13వ వార్డులోని పటేల్ రోడ్‌లో నివాసముంటున్న లింగంపల్లి జమున ఇంట్లో గురువారం ఉదయం ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని ఇల్లు, బట్టలు, డబ్బులు కాలిపోయాయి. వివరాల్లోకి వెళితే.. ఇళ్లలో పనులు చేసుకుని జీవించే జమున ఉదయం ఇంట్లో దేవుడి వద్ద దీపం పెట్టి పనుల కోసం బయటకు వెళ్లింది. దీపం ప్రమాదవశాత్తు కిం దపడి మంచానికి బట్టలకు అంటుకుంది. దీంతో మంటలు వ్యాపించి ఇంటిపై కప్పు, ఇ తర సామగ్రి కాలిపోయాయి. కూతురు బడి ఫీజుకోసం దాచిన రూ.10వేలు మంటల్లో దగ్ధమైనట్లు బాధితురాలు తెలిపింది. బాధిత కుటుంబానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కటుకం రాజేంద్రప్రసాద్, జోనల్ చైర్మన్ లింగ ఉదయ్ కుమార్, కోశాధికారి చింతకింది ప్రదీప్, భూపతి 25 కిలోల బియ్యం అందించారు.

గడ్డివాము దగ్ధం

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తిలో పోతరాజు శివరాజంకు చెందిన గడ్డివాము గురువారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని కాలిపోయింది. రైతు శివరాజం తన ప్లాట్‌లో రూ.30వేల విలువైన 6 ట్రాక్టర్ల గడ్డిని నిలువ ఉంచగా ప్రమాదవశాత్తు నిప్పంటుకుని కాలిపోయినట్లు రైతు తెలిపాడు.

7 నుంచి క్రికెట్ టోర్నీ

కథలాపూర్: మండలంలోని సిరికొండలో ఈనెల 7 నుంచి మండలస్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు దూలూరి శ్రీధర్ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 6 లోగా నిర్వాహకులను సంప్రదించాలన్నారు. వివరాలకు సెల్‌నెంబర్: 9440009349లో సంప్రదించాలన్నారు.

కరాటేలో విద్యార్థులకు పతకాలు

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజీవ్ మాధ్యమిక్ సర్వశిక్ష అభియాన్ ద్వారా విద్యార్థులకు 3 నెలలు కరాటే శిక్షణ కల్పించారు. కరాటేలో ప్రతిభ కనబర్చిన 9వ తరగతి విద్యార్థి భార్గవికి బంగారు పతకం, ప్రశంస పత్రం, అశ్వినికి వెండి పతకం, ప్రశంస పత్రాన్ని ఇబ్రహీంపట్నం ట్రెడిషనల్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, విద్యా కమిటీ చైర్మన్ జలేందర్, కరాటే చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఎస్.ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

కోరుట్లటౌన్: పట్టణంలోని నవజ్యోతి విద్యార్థులు గురువారం అభినందన ర్యాలీ నిర్వహించారు. ఇటీవల పాఠశాలకు చెందిన విద్యార్థులు పలు రంగాల్లో పట్టణ, మండల, జిల్లా రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో ప్రతిభచాటి అవార్డులు అందుకోవడంపై అభినందన ర్యాలీ చేపట్టినట్లు కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ సుకుమార్, సుజాత తెలిపారు. వైస్‌ప్రిన్సిపాల్ అజీజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కథలాపూర్: ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని కథలాపూర్ తహసీల్దార్ మధుకు గురువారం ఆదివాసీ సంఘం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. లంబాడీను మధ్యలో ఎస్టీ జాబితాలో చేర్చారని.. వారిని ఆ జాబితాలో నుంచి తీసివేయాలని కోరారు. ఆదివాసీ సంఘం మండలాధ్యక్షుడు మంగి శేషాద్రి, నాయకులు శ్రీనివాస్, భూమేశ్, రాజు, దినేశ్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

కోరుట్లరూరల్: మండల వనరుల కేంద్రంలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను మండల విద్యాధికారి గంగుల నరేషం గురువారం ఆవిష్కరించారు. అనంతరం సంఘం మండల అధ్యక్షుడు సర్తాజ్ అహ్మద్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీ ప్రక్రియ వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి. ధరందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

మల్లాపూర్: రాష్ట్రస్థాయిలో సూపర్ స్టూడెంట్స్‌కు ఎంపికై గత నెల 16న మనటీవీ టీ సాట్‌లో పాల్గొన్న ముత్యంపేటకు చెందిన దారవేని శివానిని గురువారం సర్పంచ్ దొడె రాజు, వైస్ ఎంపీపీ సుద్దాల నడ్పిగంగారాం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాని అద్భుత ప్రతిభ కనబర్చి గురుకుల పాఠశాలల కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా ప్రసంశాపత్రాన్ని అందుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ కిసాన్‌మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి, సీనియర్‌నాయకులు దొడె గంగనర్సయ్య, గొరు నాగేష్, తక్కల్ల నరేష్‌రెడ్డి, గొల్లపెల్లి రామాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల ధర్నా

కథలాపూర్: దళితులపై దాడులు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ అరెస్టును ఖండిస్తూ కథలాపూర్‌లో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. కథలాపూర్ బస్టాండ్ కూడలి వద్ద నాయకులు రోడ్డుపై బైఠాయించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు పానుగంటి భాస్కర్, నాయకులు కాశవత్తుల లక్ష్మీరాజం, శనిగారపు గణేశ్, బాలె నీల కంఠం, శ్రీధర్, రత్నాకర్, మహేశ్, రాజు, నవీన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

వెంకట్రావ్‌పేట వాసుల వినూత్న నిరసన

మెట్‌పల్లి: మండలంలోని వెంకట్రావ్‌పేటలో గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 35వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్లేట్లను చప్పుడు చేస్తూ వినూత్న నిరసన చేపట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ గ్రామాన్ని మున్సిపాల్టీలో విలీనం చేయవద్దని, డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూదేవి, సంగీత, లక్ష్మి, రాజవ్వ, జమున, గంగు, పద్మ, మాధవి పాల్గొన్నారు.



ప్లేట్లు కొడుతూ నిరసన తెలుపుతున్న మహిళలు

బతుకు చిత్రం

వారిదో వింతైన జీవనం.. ఊరి చివరన గుడిసెలు.. వెన్నెల వెలుగే వారి జీవితానికి వెలుగులు.. ఉమ్మడి కుటుంబం వారి బతుకు పోరాటానికి ప్రతీక. సొంతిల్లు లేదు.. సొంతూరు ఉండదు.. వారు బహుదూరపు బాటసారులు.. ఊళ్లో పండుగైతే ఇంట్లో పండుగైనట్లు సంబర పడతారు. పల్లె సంస్కృతికి అద్దం పడుతూ గంగిరెద్దులను వెంట వేసుకుని పల్లెల్లో ఆడిపాడుతారు. గంగిరెద్దు.. పొట్టేలు విన్యాసాలతో చూపరులను ముగ్ధులను చేస్తారు. వారే గంగిరెద్దుల కులస్తులు. ఖరీఫ్ వరికోతలు పూర్తయి.. సంక్రాంతి పండుగ వస్తున్న తరుణంలో పల్లెల్లోకి వచ్చి సందడి చేస్తున్నారు. ఈ సందర్భంగా వారిని జీవన పోరాటంపై 'బతుకుచిత్రం' కథనం...



డూ..డూ.. బసవన్న

- గంగిరెద్దు ఆటలు.. పల్లె సంస్కృతికి బాటలు • ఊరు పదానికి వారధులు
- సంచార జీవులు.. ఊరి చివర గుడిసెలు • ఉమ్మడి కుటుంబానికి ప్రతీక
- ఇదీ.. గంగిరెద్దుల వారి బతుకు చిత్రం

మల్యాల(చొప్పదండి): అయ్యగారికి దణ్ణం పెట్టు.. అవ్వగారికి దణ్ణం పెట్టు..రైతన్నలకు దీవెనలియ్యి బసవన్న.. అంటూ ఊరూరా తిరుగుతూ పల్లె సంస్కృతిని కాపాడుతున్నారు గంగిరెద్దులవారు.ఏడాదిలో తొమ్మిది నెలలు ఊరూరా తిరుగుతూ..గంగిరెద్దు ఆటలు..పొట్టెలు కొట్లాటలతో సందడి చేస్తారు. ఇంటింటా యాచిస్తూ పొట్ట పోసుకుంటారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో..



పొట్టేలుతో విన్యాసం..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో గంగిరెద్దుల కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ప్రాంతంలోని ధర్మరాజుపల్లిలో 500 కుటుంబాలు, కందుగులలో 150 కుటుంబాలు, చిగురుమామిడిమండలంలో 100, జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నర్సింహులపల్లిలో 100 కుటుంబాలు, పెద్దపల్లి జిల్లా గర్రెపల్లి శివారులో 50 కుటుంబాలు ఉన్నాయి. వీరే కాక ఉమ్మడి జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో వీరు సంచార జీవనం గడుపుతుంటారు.



వస్తువులు విక్రయించేందుకు వెళ్తున్న మహిళలు

పల్లె సంస్కృతికి.. వారధులు



గంగిరెద్దు విన్యాసం

ఏడాదంతా గ్రామాల్లో సంచరిస్తూ.. గంగిరెద్దుల ఆటలతో సంస్కృతి, సంప్రదాయాలను వివిధ గ్రామాల్లో ప్రచారం చేస్తూ వారధులుగా నిలుస్తున్నారు. దానం చేసిన వారిని స్మరిస్తూ ఆటలు ఆడుతారు. 'డూ..డూ.. బసవన్న వచ్చాడు తల్లి..ఏరువాకా సాగరో రన్నో రైతన్న'..అంటూ స్వయంగా తయారు చేసిన వాయిద్యం సొన్నాయితో పాటలు పాడుతూ ఇంటింటికి తిరిగి యాచిస్తుంటారు. గంగిరెద్దుల ఆటకు గ్రామాల్లోని కొందరు తమ కుటుంబీకుల పేరుమీదుగా గొర్రె పొట్టేలను, మరికొంతమంది తమ పూర్వీకుల పేరుమీదుగా ఆభరణాలు దానం చేస్తుంటారు. పట్టణీకరణతో పల్లె సంస్కృతి కనుమరుగవుతున్నా.. ఏటా గ్రామాల్లో తిరుగుతూ గంగిరెద్దుల ఆటలు ఆడుతూ పల్లె సంస్కృతికి ప్రాణం పోస్తున్నారు.


చిమ్మ చీకటే.. వెన్నెల వెలుగులు..

ఏడాదిలో తొమ్మిది నెలలపాటు గంగిరెద్దులతో గ్రామాల్లో సంచరిస్తుంటారు. ఊరి చివరి పొలాల్లో గుడిసెలు వేసుకుని, పురుషులు గంగిరెద్దు ఆటలు ఆడిస్తుండగా, మహిళలు కట్టెలు ఏరుకుని వచ్చి, బండరాళ్లపై అన్నం ఉడకబెట్టి, చిమ్మచీకట్లోనే వెన్నెల వెలుగులను వెదుకుతూ కాలం వెళ్లదీస్తున్నారు. మహిళలు దువ్వెనలు, పిన్నీసులు, కాంటలు, దువ్వెనలు, సబ్బు డబ్బాలు ఊరూరా తిరిగి విక్రయిస్తున్నారు.

ఉమ్మడి కుటుంబానికి ప్రతీక..

ఉమ్మడి కుటుంబానికి గంగిరెద్దులవారు ప్రతీకగా నిలుస్తున్నారు. గంగిరెద్దుల ఆటల కోసం గ్రామాలు పంచుకున్నప్పటికీ ఆయా గ్రామాల్లో ఉమ్మడిగా ఆటలు ఆడుతున్నారు. మూడు తరాలుగా గంగిరెద్దు ఆటలు ఆడే నర్సింహులపల్లికి చెందిన బత్తిని కుటుంబ సభ్యులు అందరూ కలిసిమెలసి ఉంటున్నారు. 50మంది ఒకోచోట గుడిసెలు వేసుకుని ఉమ్మడిగా కలిసిమెలసి జీవిస్తున్నారు.

తాతల నాటి నుంచి..



మా తాతల నాటి నుండి గంగిరెద్దుల ఆటలే ఆడుతున్నాం. నా కొడుకులు, వాళ్ల కొడుకులు ఇప్పుడైతే గంగిరెద్దు ఆటలు ఆడుతున్నరు. ఆ తర్వాత తరం ఎట్ల ఉంటదో. ఏ ఊరికిపోయినా గంగెద్దోల్లు అచ్చిండ్రంటే ఆడబిడ్డ లెక్క చూసింద్రు.

– బత్తుల అంకూస్, నర్సింహులపల్లి

మాదంతా ఒకటే కుటుంబం



మా చిన్నబాపు, మా బాపు, మేం అందరం కలిసే ఉంటాం. ఒక్కరికి ఆపదొచ్చినా అందరం ఆదుకుంటాం. ఊర్లళ్ల గంగెద్దుల ఆటలు ఆడినన్ని రోజు ఆ ఊరి పొలిమేరల్లో ఉంటాం. కష్టమైన..సుఖమైన కలిసే పంచుకుంటం.

– బత్తుల చిన్నగంగయ్య, నర్సింహులపల్లి

ఊళ్లో పండగైతే..మా ఇంట్లో పండగే..



మేం ఉండే చుట్టు పక్కల గ్రామాల్లో ఎక్కడ పెండ్లి అయినా..సావైనా..పురుడైనా.. పుట్టెంటుకలైనా..మా ఇంట్లో వారిగా భావిస్తాం. సచ్చినకాడ..పెండ్లిళ్ల కాడ సన్నాయి ఊదుతం. వాళ్లు ఇచ్చే పైసలతో బుక్కెడు ఎక్కువబువ్వ తింటాం.

– బత్తుల రాయమల్లు, నర్సింహులపల్లి

పసిమొగ్గలపై 'కేజీ'ల భారం...

అక్షరజ్ఞానాన్ని అందుకునే పసిమొగ్గలు కార్పొరేట్ హంగుల పుణ్యామా అని కేజీల కొద్ది భారాన్ని పుస్తకాల బ్యాగు రూపంలో మోస్తున్నారు. 'అఆ' లు నేర్చుకోవడానికి పలకాబలపం సరిపోతుందని పాతికేళ్ల నాటి అనుభవజ్ఞులైన వారెవరైనా చెబుతారు. కానీ నేడు క్రాఫ్ట్ బుక్స్అని, రైమ్స్ బుక్స్ అని, కంప్యూటర్ పుస్తకాలని విద్యాలయానికి అప్పుడే అడుగుపెట్టిన పిల్లలపై యాజమాన్యాలు పుస్తకాల భారాన్ని మోపుతున్నాయి. నర్సరీ(ప్రీపేకేజీ), ఎల్‌కేజీ, యూకేజీ పేర్లతో కేజీల చొప్పున పుస్తకాల సంచి తగిలించే విద్యావిధానం కొనసాగుతోంది. ఒకటో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థుల వరకు పుస్తకాల భారం కనిష్టంగా మూడు కిలోల నుంచి ముప్పై కిలోలు ఉంటుందన్నా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ఒక్కో భ్యాగులో ముప్పై నోటుబుక్కులు.. ఆరు నుంచి ఎనిమిది పుస్తకాలు, రెట్టింపుస్థాయిలో గైడ్స్, ఇతర పుస్తకాలు కలిసి బస్తేడు అవుతున్నాయి.

'కార్పొరేట్'లో మరింత అధికం...

ప్రభుత్వ, మధ్యతరగతి విద్యాసంస్థలలో విద్యనభ్యశించే విద్యార్థులతో పోల్చితే కార్పొరేట్ విద్యాలయాల్లో విద్యార్థులపై పుస్తకాల భారం అధికంగా ఉంది. సాధారణ సెలబస్ తోపాటు, ఐఐటీ, ఇంజనీరింగ్ కోర్సులను చేజిక్కించుకునేందుకు అవసరమైన విద్యనందిస్తామని ప్రకటనలకు పోయి విద్యార్థులకు అవసరం లేకున్నా.. పలు పుస్తకాలు అంటగడుతున్నట్లు విమర్శలు అధికంగా ఉన్నాయి.

విద్యాశాఖ అదేశాలేమంటే..

పాఠశాల విద్యార్థులకు బడిబ్యాగుల భారాన్ని తగ్గించే క్రమంలో ప్రభుత్వ ఉత్తర్వు నంబర్ 22, గతేడాది జూలై 18న జారీ చేసింది. కొన్ని జిల్లాలో చేసిన సర్వే ఆధారంగా ప్రీప్రైమరీ విద్యార్థుల బ్యాగు భారం 6 నుంచి 12 కేజీలుందని, అ తర్వాత తరగతి విద్యార్థుల బ్యాగులు 12 నుంచి 20 కిలోల భారం ఉన్నట్లు తేలింది. సెకండరీ స్థాయి విద్యార్థుల బ్యాగుభారం 30వరకు ఉందని తేలడంతో ఈ విధానం విద్యార్థుల ఆరోగ్యానికి గొడ్డలిపెట్టని అధికారులు గుర్తించి దానిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు తెలిపారు. దీన్ని నియంత్రించేందుకు జీవోనం. 17 విడుదల చేసింది.

తల్లిదండ్రులపై భారమే...

తమ పిల్లలకు పుస్తకాలు కొనడం నుంచి పాఠశాలకు తీసుకెళ్లడం వరకు తల్లిదండ్రులపై భారం పడుతోంది. గోనె సంచంత పుస్తకాలను తమ పిల్లలు మోయలేరని తల్లిదండ్రులే భుజానికి వేసుకుని బడిలో దింపుతున్నారు. బ్యాగు అధిక బరువు ఉందని.. తాను మోయలేనని చెప్పినా వాటి తగ్గించేందుకు ప్రయత్నాలు చేయాల్సిన తల్లిందండ్రులు ఆ పైపుగా అడుగులు వేయకపోవడం బాధాకరం. బ్యాగు బార్డెన్ తగ్గించడానికి ఉన్న నిబంధనలు అమలు చేయాలని విద్యాలయాల యాజమాన్యాలను కోరడం లేదు.



సిరిసిల్లఎడ్యుకేషన్: చదువు చారెడు.. బలపాలు దోశడు.. అన్నట్లు తయారైంది నేటిపాఠశాల విద్యా విధానం. ఆడుతూ.. పాడుతూ పలకా, బలపం పట్టి బడికి వెళ్లాల్సిన చిన్నారులు.. వీపులపై కనీసంగా మూడు నుంచి పదికిలోల పుస్తకాల సంచుల భారాన్ని మోస్తున్నారు. అక్షరజ్ఞానం దేవుడెరుగు.. అనతికాలంలో కాళ్ల, కీళ్ల నొప్పులతో ఆస్పత్రి పాలవుతున్నారు. బ్యాగ్‌బరువును తప్పించడానికి 2017- 18 విద్యాసంవత్సరం ఆరంభంలో తెలంగాణ ప్రభుత్వం పలు నిబంధనలు విధించింది. వాటిని విధిగా అమలు చేయాలని విద్యాధికారులను ఆదేశించింది. విద్యాసంవత్సరం ముగిసే సమయం దగ్గర పడుతున్నా.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదేశాలు అమలుకు నోచుకోవడం లేదు.

బ్యాగు భారం తగ్గేదెన్నడో..?

- అమలుకు నోచుకోని ఆదేశాలు • రోగాల బారిన పడుతున్న విద్యార్థులు • పది కిలోల బ్యాగులు మోస్తున్న బాలలు
- చోద్యం చూస్తున్న అధికారులు.. • కాగితాలకే పరిమితమైన 'నో బ్యాగ్ బర్డెన్' • పర్యవేక్షణ లేదు.. పట్టింపు లేదు
- మూడు నెలల్లో ముగియనున్న విద్యా సంవత్సరం

చర్యలు శూన్యం...

పాఠశాల స్థాయిలో బోధన చేయాల్సిన సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ విద్యాసంవత్సర ఆరంభంలో వెనకడుగు వేసింది. నర్సరీ నుంచి 5వ తరగతి వరకు పుస్తకాలు అందిస్తామని విద్యా శాఖ మంత్రి, అధికారులు ప్రకటించినా విద్యాసంవత్సర ప్రారం భంలో మాట మార్చారు. దీంతో ఎవరికి ఇష్టమచ్చిన పుస్తకాలను వాళ్లు వాడుతుండడంతో బ్యాగుబరువు పెరిగిపోతోంది. దీనిని పర్యవేక్షణ చేయాలని మళ్లీ ఆదేశాలు వచ్చినా క్షేతస్థాయిలో అమలు శూన్యంగా మారిపోయింది.

తరగతులు	పుస్తకాల బ్యాగు భారం
1 నుంచి 2	1.5 కేజీలు
3 నుంచి 5	2 నుంచి 3 కేజీలు
6 నుంచి 7	4 కేజీలు
8 నుంచి 9	4.5 కేజీలు
తరగతి 10	5 కేజీలు



అధిక భారంతో అనారోగ్యమే..



పాఠశాల విద్యార్థులకు అధిక భారం ఉన్న బ్యాగులు వేయడం వల్ల వెన్నుపాము, కీళ్ల నొప్పులు వస్తాయి. చిన్న వయస్సులో చేసే ప్రతీది పెద్దయ్యాక వాటి ప్రభావం ఉంటుందని గమనించాలి. ప్రభుత్వ ఆదేశాల్లో బ్యాగు భారం మంచిగా నిర్ణయించారు. దానిని అమలు చేస్తే మంచిది. ప్రస్తుతం ఉన్న పిల్లల బ్యాగులు భారం ఎక్కువగా ఉంది.

– మురళీధర్‌రావు, పిల్లల వైద్యనిపుణుడు, రాజన్న సిరిసిల్ల

నిబంధనలు అమలు చేయాలని చెప్పాం..



బ్యాగుభారాన్ని తగ్గించడానికి ఉన్న ఆదేశాలను పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల అధికారులు తెలిపాం. దీనిపై ఇప్పటికే విద్యాసంస్థల యాజమాన్యాలతో సమావేశం చేసి నిబంధలు తెలిపాం. కొన్ని విద్యాలయాలు వీటిని పాటిస్తున్నాయి. బ్యాగులను పాఠశాలలో ఉంచేందుకు స్థలాన్ని కేటాయించాలని చెప్పాం. మళ్లీ చర్యలకు వెళ్తాం.

– రాధాకిషన్, డీఈవో, రాజన్న సిరిసిల్ల